ప్రజాశక్తి
ఆదివారం 20 ఏప్రిల్ 2025   8 పేజీలు
గుంటూరు   పల్నాడు





పిల్లల కోసం కార్పొరేట్ వేట



- అడ్మిషన్లు చేయాలని వత్తిడి
- పిల్లల్ని చేర్పిస్తేనే జీతాలు ఇస్తామని హుకుం
- విద్యార్థులను చేర్పించేందుకు ఉపాధ్యాయులు ఇళ్లబాట

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాబోయే విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు పెంచుకునేందుకు కార్పొరేట్ సంస్థలు తమ వద్ద పనిచేస్తున్న ఉపాధ్యాయులపై ఒత్తిడి పెంచాయి. ఉపాధ్యాయులను అడ్మిషన్ల కోసం ఇంటింటికి తిప్పుతున్నారు. మహిళా ఉపాధ్యాయులు సైతం ఎండల్లో తిరగలేక ఇబ్బంది పడుతున్నారు. ఒక్కొక్క ఉపాధ్యాయునికి 20 మంది విద్యార్థులను చేర్పించేందుకు లక్ష్యాలను నిర్దేశించారు. పిల్లలను చేర్పిస్తేనే జీతాలు ఇస్తామని చెప్పి లేదంటే వేసవి కాలంలో జీతాలు ఇవ్వలేమని చెబుతున్నారు. విద్యార్థుల్ని చేర్పించని వారిని ఉద్యోగం నుంచి తొలగించించేందుకు హుకుం జారీ చేస్తున్నారు. కొన్ని పాఠశాలలు ఈనెల 18 నుంచి సెలవులు ప్రకటించగా మరికొన్ని పాఠశాలలు ఈనెల 23 నుంచి వేసవి సెలవులు ఇవ్వనున్నారు. అధికారికంగా సెలవులున్నా అనధికారికంగా ఉపాధ్యాయులు వేర్వేరు పనుల్లో నిమగ్నమవ్వక తప్పదు. ప్రైవేట్ సంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు మండుటెండల్లో ఇంటింటికి వెళ్లి పిల్లల కోసం అన్వేషణ చేస్తున్నారు. ఎల్‌కెజి నుంచి 9వ తరగతి వరకు చదివే వారిని తమ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను వేడుకుంటున్నారు ఇందుకోసం బృందాలు వారీగా ఇంటిబాట పట్టారు. పాఠశాలల సంఖ్య పెరుగుతుండటంతో పోటీ పెరుగుతోంది. అంతేగాక కొన్ని సంస్థలకు అక్కడి వాతావరణ పరిస్థితులు దృష్ట్యా విద్యార్థులు ఒక పాఠశాల నుంచి మరొక పాఠశాలకు మారుతున్నారు. దీంతో మధ్య తరహా పాఠశాలలకు అడ్మిషన్లు తగ్గుతున్నాయి. కోల్పోయిన అడ్మిషన్లను తిరిగి పునరుద్ధరించుకునేందుకు గత నెల రోజులుగా కసరత్తు చేస్తున్నారు. ఒకవైపు పిఆర్వోల ద్వారా అడ్మిషన్ల కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్న విద్యాసంస్థలు మరోవైపు ఉపాధ్యాయులను కూడా లక్ష్యాలను నిర్దేశించి ఎక్కువ మంది విద్యార్థులను చేర్పించేందుకు తాపత్రయ పడుతున్నాయి. ఎక్కువ మంది విద్యార్థులు చేర్పించిన వారికి ప్రోత్సాహక బహుమతులు కూడా ఇస్తున్నారు విద్యార్థులు చేర్పించలేని వారికి ఇబ్బందులు ▶ 2లో



స్టాల్స్‌ను పరిశీలిస్తున్న విజయానంద్

ఈ-వ్యర్థాలపై అవగాహన పెంచుకోవాలి

'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర'లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

ప్రజాశక్తి-గుంటూరు

ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ పరికరాల వ్యర్థాల నిర్వహణ శాస్త్రీయ పద్ధతిలో చేయటం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోగలమని, ప్రజల్లో ఈ అంశంపై విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో భాగంగా ఈ-వ్యర్థాల నిర్వహణపై గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో చీఫ్ సెక్రెటరీ విజయానంద్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె.పట్టాభిరామ్, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జేసీ ఎ.భార్గవ్‌తేజ, నగర కమిషనరు పి.శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి మేయర్ షేక్.సజీలా, ఎమ్మెల్యేలు మహమ్మద్ నసీర్ అహ్మద్, గళ్లా మాధవి, బి.రామాంజనేయులు పాల్గొన్నారు. తొలుత విజ్ఞాన మందిరం ఆవరణలో వివిధ సంస్థలు, పాఠశాలలు ఏర్పాటు చేసిన ఈ వ్యర్థాల స్టాల్స్, ఫొటో ఎగ్జిబిషన్‌ను విజయానంద్, అధికారులు, ఎమ్మెల్యేలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మొక్కలు నాటారు. నగరలో ఈ-వ్యర్థాల సేకరణ కోసం వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో విజయానంద్ మాట్లాడుతూ ▶ 2లో



స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో హోం మంత్రి అనిత

తప్పు చేసిన వారిని ఉపేక్షించొద్దు

- విధి నిర్వహణలో కఠినంగా ఉండండి
- ధైర్యంగా డ్యూటీ చేయండి-అండగా ఉంటాం
- పోలీసు అధికారులతో హోంమంత్రి అనిత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

తప్పుచేసిన వారిని ఉపేక్షించద్దు... విధి నిర్వహణలో కఠినంగా ఉండండి.. అని గుంటూరు రేంజి పోలీసు అధికారులకు హోం మంత్రి వంగలపూడి అనిత సూచించారు. రాజకీయ నాయకులు, సంఘ వ్యతిరేక శక్తుల విషయంలో ధైర్యంగా డ్యూటీ చేయాలని, అండగా ఉంటామని చెప్పారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం ఆమె గుంటూరు రేంజి పరిధిలోని పోలీసు అధికారులతో అంతర్గత సమీక్ష నిర్వహించారు. తొలుత స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని గార్డెన్లో పారిశుధ్య ▶ 2లో

ఉద్యోగాల పేరిట రూ.కోటిన్నరకుపైగా టోకరా

- రాష్ట్ర సచివాలయంలో ఎఎస్‌ఒనంటూ వసూళ్లు
- నకిలీ ధ్రువపత్రాలు, అపాయింట్‌మెంట్ ఆర్డర్లు అందజేత
- బాధితుల ఫిర్యాదుతో కేటుగాడి అరెస్టు





వివరాలు వెల్లడిస్తున్న సిఐ రమేష్ బాబు, వెనక ముసుగులో నిందితుడు.... స్వాధీనం చేసుకున్న పరికరాలు, నకిలీ స్టాంపులు

ప్రజాశక్తి - తెనాలి

ప్రభుత్వ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ ఓ కేటుగాడు పెద్ద మొత్తంలో నగదును వసూలు చేశాడు. ఇందుకుగాను ఏకంగా సచివాలయంలో ఎఎస్‌ఒ అవతారం ఎత్తి నిరుద్యోగుల నుండి దాదాపు రూ.కోటిన్నరకు పైగా వసూలు చేశాడు. ఆ డబ్బుతో ఇల్లు, బంగారం, వగైరాలు కొనుగోలు చేసి జల్సా చేస్తున్నాడు. అతనికి సొమ్ములిచ్చి మోసపోయామని గ్రహించిన బాధితుల ఫిర్యాదుతో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు వివరాలను సిఐ ఎస్.రమేష్‌బాబు స్థానిక త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో శనివారం వెల్లడించారు.

స్థానిక చెంచుపేట అమరావతి ప్లాట్స్ చెందిన తేజకృష్ణ కమల్ తాను రాష్ట్ర సచివాలయంలోఎఎస్‌ఒగా పని చేస్తున్నట్లు ప్రచారం చేసుకున్నాడు. అందుకు తగిన గుర్తింపు కార్డునూ స్వయంగా తయారు చేసుకున్నాడు. ఈ క్రమంలో అదే ప్రాంతంలో నివసించే బిఎస్‌ఎన్‌ఎల్ రిటైర్డ్ ఉద్యోగి ఆళ్లమూడి శివప్రసాద్‌కు పరిచయమయ్యాడు. అతనికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుమార్తెకు వివాహం ▶ 2లో



ఉండవల్లిలో సమావేశమైన రైతులు

రాజధానికి భూముల్ని లాక్కోవద్దు

తీసుకుని తీరతామంటూ అధికారులు ప్రకటించడం సరికాదు

ప్రజాశక్తి- తాడేపల్లి

రాజధాని నిర్మాణంలో బలవంతంగా రైతులభూములు లాక్కోవడం సరికాదని రైతుసంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకర్‌రావు అన్నారు. రాజధానిలో ఇంతవరకు ల్యాండ్ పూలింగ్‌లో భూములివ్వని పెనుమాక, ఉండవల్లి రైతుల విస్తృత సమావేశం ఉండవల్లిలోని రైసుమిల్లు ఆవరణలో శనివారం నిర్వహించారు. సమావేశానికి రాజధాని రైతుసంఘం డివిజన్ అధ్యక్షులు కె.ఈశ్వర్‌రెడ్డి అధ్యక్షత వహించగా శివశంకర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులపై కక్ష సాధింపు చర్యలుకు పూనుకోవద్దని కోరారు. బలవంతంగా భూసేకరణ చేస్తామంటూ అధికారులు ప్రకటనలివ్వడం మానుకోవాలని సూచించారు. ఈ ప్రాంతంలో గత టిడిపి ప్రభుత్వం భూములపై విధించిన వివిధ రకాల జోన్లు వల్ల ఇప్పటికి ఆ భూములు నిర్మాణాలు చేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిఆర్‌డిఎ అధికారులు ఉండవల్లి, పెనుమాక గ్రామాల్లో పూలింగ్‌లో భూములివ్వని రైతుల దగ్గరకు వచ్చి మీకు నచ్చిన చోట్ల ప్లాట్లు ఇస్తామంటూ నమ్మబలుకుతున్నారని చెప్పారు. ఇప్పటికి పూలింగ్‌లో ఇచ్చిన రైతులకు వాణిజ్య, రెసిడెన్షియల్ ▶ 2లో

పిల్లల కోసం కార్పొరేట్ వేట

(మొదటి పేజీ తరువాయి)

తప్పవంటున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న వారిని కూడా ప్రైవేటు సంస్థల వారు గాలం వేస్తున్నాయి. వీటిపై ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు,అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.

కళాశాలల్లోనూ ఇదే తీరూ..

ఇంటర్ కళాశాలల్లో ప్రవేశాల కోసం కార్పొరేట్ సంస్థలు గత మూడునెలలుగా ఇదే తంతును కొనసాగిస్తున్నారు. ఒక వైపు పిఆర్‌వోలు ముందుగానే వివిధ పాఠశాలల్లో టెన్తు చదివే విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులను ప్రసన్నం చేసుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. మరోవైపు టెలి కాలర్స్ ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు చేయిస్తున్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం చేరితే రెండు సంవత్సరాలు అదే కళాశాలలో చదివే అవకాశం ఉండటంతో ఎక్కువ మంది టెన్తు విద్యార్థుల తల్లిదండ్రులకు గాలం వేస్తున్నారు. కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులు, ఉద్యోగులు, పిఆర్‌వోలు, టెలికాలర్స్ ద్వారా విద్యార్థులను ఆకర్షిస్తున్నారు. పేరెన్నికగన్న కళాశాలల్లో నేరుగా చేరే వారు ఉంటారు. కార్పొరేట్‌లోనే మధ్యతరహా కళాశాలల్లో ఈ ఒత్తిడి అధికంగా ఉంటోంది.

ఈ-వ్యర్థాలపై అవగాహన పెంచుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎలక్ట్రానిక్ ఉపకరణాలు ప్రతి ఒక్కరూ విరివిగా వినియోగిస్తున్న నేపథ్యంలో ఈ-వ్యర్థాలను సరైన పద్ధతిలో ప్రాసెస్ చేయకుండా పారవేస్తే భూ కాలుష్యం, నీటి కాలుష్యం పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురవుతారన్నారు. ఈ-వ్యర్థాల సేకరణకు గుంటూరుతోపాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో రెడ్యూస్, రీయూజ్, రీ సైక్లింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ-వ్యర్థాలను ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్ల నిర్వహణ ద్వారా సంపద సృష్టించవచ్చన్నారు. దీని కోసం త్వరలో ప్రత్యేక పాలసీని ప్రభుత్వం తీసుకురానున్నదని తెలిపారు.

కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ భారతదేశం ప్రతి సంవత్సరం 3.8 మిలియన్ టన్నుల ఈ-వ్యర్థాలను ఉత్పత్తి చేస్తూ ప్రపంచంలోనే మూడవ స్థానంలో ఉందన్నారు. దీనిలో 15 నుంచి 20 శాతం మాత్రమే ప్రాసెస్ జరుగుతోందని, మిగతా 80 శాతం ప్రాసెస్ చేయకుండా పడవేయటం వల్ల పర్యావరణానికి హాని కలుగుతోందని చెప్పారు. గత ప్రభుత్వం చెత్తపై పన్ను వేస్తే, కూటమి ప్రభుత్వం వ్యర్థాలకు డబ్బు అందిస్తుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పట్టణంలో, గ్రామాల్లోనూ ఈ - వ్యర్థాల సేకరణకు ప్రత్యేకంగా ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ప్రజలు అక్కడ ఈ-వ్యర్థాలను ఇస్తే నిర్దేశించిన మేరకు ఏజెన్సీలు నగదు కూడా ఇస్తాయని చెప్పారు. నగర కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఈ-వ్యర్థాల సేకరణను నిరంతర ప్రక్రియగా ప్రత్యేకంగా 3 వాహనాలు ఏర్పాటు చేశామన్నారు. తొలుత కలెక్టరేట్ నుండి వెంకటేశ్వర విజ్ఞాన మందిరం వరకూ నిర్వహించిన ర్యాలీని ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్ గల్లా మాధవి, బి.రామాంజనేయులు, ఇన్‌ఛార్జి మేయర్ సజీలా, కమిషనర్ జెండా ఊపిప్రారంభించారు.

రాజధానికి భూముల్ని లాక్కోవద్దు

(మొదటి పేజీ తరువాయి)

ప్లాట్లు ఎక్కడో చూపించలేదని, దీనివల్ల అధికారుల మాటలకు విశ్వసనీత కరువైందని తెలిపారు. ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఉండవల్లిలో 9 జోన్స్ ఎత్తివేయాలని, బహుళంతస్తులు కట్టుకునే విధంగా రైతులకే అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జీవో రూపంలో తీసుకొని వస్తే సీడ్ యాక్సెస్ రోడ్డుకు భూమి ఇవ్వటానికి రైతులు ముందుకొస్తారన్నారు. రైతులు కూడా రాజధాని అభివృద్ధి కోరుకుంటున్నారని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ప్రముఖ న్యాయవాది సంపర శ్రీనివాసరావు మాట్లాడుతూ చట్టం రైతులకు అనుకూలంగానే ఉందని, దాన్ని ఏ అధికారి అయినా ఉల్లంఘించి రైతుల మీదకు భూమి లాక్కోవడానికి ప్రయోగిస్తే వారుకూడా చట్టం ముందు నిలబడాలి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో డాక్టర్ గాదె కన్నారావు నాయుడు, దంటు బాలాజీరెడ్డి, పి.వీరస్వామి, బకిరెడ్డి కోటేశ్వరావు, ఆళ్ల వాసు, పెన్నేరు కోటేశ్వరరావు, ఎస్.మణి, గాదె శివరామకృష్ణ, మున్నంగి అంజిరెడ్డి, గుర్రాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మతోన్మాద ఎజెండాలో భాగామే వక్ఫ్ సవరణ చట్టం : వైవి సుబ్బారెడ్డి

ప్రజాశక్తి- తాడేపల్లి

బిజెపి తన మతోన్మాద ఎజెండా అమలు భాగంగా ముస్లిములపై విద్వేషాన్ని చిమ్ముతూ అనేక దాడులు చేస్తోందని రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి మండిపడ్డారు. శనివారం వైసిపి ఎమ్‌టిఎంసి కన్వీనర్ దొంతిరెడ్డి వేమారెడ్డి, ముస్లిమ్ పెద్దలు ఆయన్ను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారం చేపట్టినప్పటి నుంచి లవ్ జిహాద్, ఘర్వాపసీ, కామన్ సివిల్ కోడ్, మసీదుల విధ్వంసం, మూక హత్యలతో మతోన్మాద శక్తులు తలపడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు సరికొత్తగా వక్ఫ్ బోర్డు సవరణ చట్టం ద్వారా ముస్లింలు ధార్మిక, సామాజిక, సాంస్కఅతిక సంస్థలపై దాడి తలపెట్టిందని విమర్శించారు. ఈ చట్టం ఆస్తుల కబ్జా చేయడానికి తప్ప, వక్ఫ్ ఆస్తులు అభివృద్ధికి కాదన్నారు. బిజెపి దుర్మార్గమైన సవరణలు చేస్తూ ముస్లిం ప్రజల ఆస్తులపై యుద్ధం ప్రకటించే ఈ బిల్లును టిడిపి, జనసేనతో సహా మరికొన్ని పార్టీలు బలపర్చడంతో పార్లమెంట్ సమావేశంలో ఈ బిల్లు ఆమోదం పొందిందని అన్నారు. టిడిపి, జనసేనల



వైఖరి లౌకికత్వానికి విఘాతం కలిగించేలా ఉన్నాయన్నారు. మసీదులు, దర్గాలు, శ్మశానాలు ఇప్పుడు మరింత ప్రమాదంలో పడనున్నాయని హెచ్చరించారు. లక్షల ఎకరాల వక్ఫ్ బోర్డు ఆస్తులను కొల్లగొట్టబడతాయని, ఇతర మతాల వారిని వక్ఫ్ బోర్డు సభ్యుల్లో చేర్చి వాటిని వివాదాస్పదం చేసి, మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. భారత ప్రజలను మతపరంగా విభజించే కుట్రలో భాగమైనన్నారు. కార్యక్రమంలో నాయకులు డి.వేమారెడ్డి, మొహమ్మద్ గోరెబాబు, మత పెద్దలు అబ్దుల్ రహీం, నూర్ మొహమ్మద్, మొహమ్మద్ అన్వర్, యండి బాబ్జి, సర్దార్, ఇర్ఫాన్, ఖలీల్, బేగ్, షేక్ కరీముల్లా, ఇబ్రహీం, షఫీ, షేక్ సలీం బాషా, ఖుర్ధుస్ పాల్గొన్నారు.

ఉద్యోగాల పేరిట రూ.కోటిన్నరకుపైగా టోకరా

(మొదటి పేజీ తరువాయి)

కాగా కుమారుడు వెంకట మణికంఠ శివశంకర్ ఇంజినీరింగ్ చదివి ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నాడు. ఇతనికి ఏపీ హైకోర్టులో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం ఇప్పించగలనని తేజకృష్ణ కమల్ నమ్మబలికాడు. దానికి కొంత ఖర్చవుతుందని చెప్పి ముందుగా రూ.3.40 లక్షలు తన బ్యాంకు ఖాతాకు బదిలీ చేయించుకున్నాడు. ఏపీ హైకోర్టు సిటిజన్ పోర్టల్ వెంకట మణికంఠ శివశంకర్ వివరాలు నమోదైనట్లు వారికి ఫోన్ ద్వారా ఓటిపి పంపించాడు. ఆ తర్వాత ఫేక్ కాల్ లెటర్ తెచ్చి ఉద్యోగానికి ఎంపికైనట్లు చూపించాడు. అది నిజమేనని నమ్మిన శివప్రసాద్ తన ద్వారా పట్టణానికి చెందిన పాండురంగ విట్టల్, గుంటూరుకు చెందిన గౌరీనాథ్ శాస్త్రిని పరిచయం చేసి వాళ్ల పిల్లలకు కూడా ఉద్యోగాలు కావాలంటూ తేజ కృష్ణ కమల్‌ను కలిశారు. వారి నుంచి కూడా రూ.12 లక్షలు వసూలు చేశాడు. అంతేకాకుండా ఫిర్యాది శివశంకర్‌కు రాజధాని ప్రాంతంలో చౌకగా స్థలం ఇప్పిస్తానంటూ నమ్మబలికి మరో రూ.12.40 వసూలు చేసి నకిలీ ధ్రువపత్రాలు ఇచ్చాడు. అది నిజమని నమ్మిన శివశంకర్ వియ్యంకుడు కూడా 800 గజాలు స్థలం కావాలంటూ రూ.40 లక్షలు తేజ కృష్ణకు అప్పగించాడు. వారినీ నకిలీ డాక్యుమెంట్లతో బురిడీ కొట్టించాడు. అంతేకాకుండా బంగారపు బిస్కెట్లు తక్కువ ధరకు వస్తాయంటూ నమ్మబలకడం, డబ్బులు వసూలు చేయడం, వాటితో తానే బంగారం కొనుక్కోవడం, తనకు ఇంటిని సమకూర్చుకోవడం వంటివి చేశాడు. ఇవన్నీ జరుగుతున్న క్రమంలో కుమారుడి ఉద్యోగం కోసం శివశంకర్ పలుమార్లు తేజ కృష్ణను నిలదీశాడు. సమాధానం దాటవేస్తూ వచ్చిన తేజకృష్ణ కమల్‌పై అనుమానం వచ్చి 3 టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా కడపకు చెందిన బాలచంద్ర నుంచి రూ.3.50 లక్షలు, హైదరాబాద్‌కు చెందిన ప్రియ నుంచి 1.5 లక్షలు, అంగలకుదురుకు చెందిన శ్రావణ్ నుంచి రూ.3.50 లక్షలు, గుంటూరుకు చెందిన శ్వేత నుంచి రూ.13 లక్షలు, వైజాగ్ కు చెందిన రాజు నుంచి రూ.2.50 లక్షలు, గుంటూరుకు చెందిన ఫణి నుంచి రూ.3.10 లక్షలు, పెదరావూరుకు చెందిన రిపోర్టర్ సుధాకర్ నుంచి రూ.1.50 లక్షలు, ఇలా దాదాపు రూ.కోటిన్నర వరకు వసూలు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుని వద్ద నకిలీ స్టాంపులు, లాప్టాప్, స్కానర్లు, ఫేక్ హెల్త్ కార్డులు, తదితర సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో ఎస్సై కరిముల్లా, కానిస్టేబుల్స్ పి.మురళి, కె.బాబురావు, ఎస్.జయకర్, శ్రీనివాసరావు, వై.నాగ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తప్పు చేసిన వారిని ఉపేక్షించొద్దు

(మొదటి పేజీ తరువాయి)

కార్మికులతో కలిసి ఊడ్చి శుభ్రం చేశారు. అనంతరం సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మహిళలు, చిన్నారుల కేసులకు సంబంధించి నిందితులకు శిక్షలు పడే విధంగా కృషి చేయాలని, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయం, సరఫరాపై ఉక్కు పాదం మోపి, సరఫరా లింకులను కూకటివేళ్లతో తొలగించాలని చెప్పారు. సైబర్ నేరాలపై అవగాహన కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రోడ్డు భద్రత నిబంధనల అమలుకు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు.

రేంజి ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి మాట్లాడుతూ నేరాల నియంత్రణకు అవలంబిస్తున్న అధునాతన విధానాలు, ప్రజలకు అత్యుత్తమ సేవలందించడం కోసం రూపొందించిన కార్యక్రమాలను వివరించారు. పల్నాడు జిల్లా ఎస్‌పి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ 'మీతో - మేము' కార్యక్రమం ద్వారా సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నామని 'డిజిటల్ భారీ కేడింగ్' విధానంతో రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వాహనాల వివరాలను సేకరించి చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో అక్కడక్కడా ఫ్యాక్షన్ గొడవలున్న గ్రామాల్లో బాధితులకు భరోసా కల్పించేందుకు క్షేత్రస్థాయిలో పోలీసు అధికారులు పర్యటిస్తున్నారని తెలిపారు. గుంటూరు జిల్లా ఎస్‌పి సతీష్ కుమార్ మాట్లాడుతూ మహిళలపై, చిన్నారులపై నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ప్రజలకు సైబర్ నేరాలు, ఇతర నేరాలపై ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. సోషల్ మీడియా కేసులకు సంబంధించి పటిష్టమైన చర్యలు తీసుకుంటూ ఎప్పటికప్పుడు బాధ్యులపై కేసులు నమోదు చేసి అరెస్టులు చేస్తున్నామన్నారు.

బాపట్ల జిల్లా ఎస్‌పి తుషార్ దూడి మాట్లాడుతూ సముద్ర తీర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల వినియోగం ద్వారా నిరంతరం గస్తీ నిర్వహిస్తు, అప్రమత్తంగా ఉంటున్నామని, స్థానిక యువకులకు శిక్షణివ్వడం ద్వారా సముద్రతీర ప్రాంతాల్లో ప్రమాదాలు జరక్కుండా చర్యలు తీసుకుంటున్నామని, మహిళలు చిన్నారులకు సంబంధించిన కేసులలో ఎన్నడు లేని విధంగా శిక్షలు పడే విధంగా కృషి చేశామని చెప్పారు. నెల్లూరు జిల్లా అదనపు ఎస్‌పి సౌజన్య మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నామని, 'పల్లెనిద్ర' కార్యక్రమంతో క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రకాశం జిల్లా ఎస్‌పి దామోదర్ మాట్లాడుతూ మహిళలపై నేరాలు నియంత్రించడానికి పలు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, ఆ కార్యక్రమాల్లో మహిళా పోలీసులను, పాఠశాల ఉపాధ్యాయులను భాగస్వాములు చేస్తూ ప్రతి ఒక్క విద్యార్థికి అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించామని, సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల సహాయంతో జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన ఏర్పాటు చేశామని, వీటి ద్వారా అనేకమైన కేసులను చేధించామని తెలిపారు.



దాచేపల్లి సిఐపై చర్యలు తీసుకోవాలి

మాజీ మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సోషల్ మీడియాలో పోస్టింగ్‌లకు సంబంధించి కూటమి ప్రభుత్వం ఒక్కో కేసులో ఒక్కో విధంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజమెత్తారు. వైసిపి కార్యకర్త పాలేటి కృష్ణవేణిని దాచేపల్లి పోలీసులు అరెస్టు చేసి అతిదారుణంగా వ్యవహరించారని ఆరోపించారు. టిడిపి, బిజెపి నాయకులపై అభ్యంతరకర పోస్టింగులు పెట్టిన వైసిపి కార్యకర్తను అరెస్టు చేసిన దాచేపల్లి పోలీసులు రెండు రోజుల క్రితం గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. ఆమెను శనివారం పరామర్శించిన అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ వ్యబిచారం కింద కేసు పెడతానంటూ కృష్ణవేణిని దాచేపల్లి సిఐ భాస్కర్ తీవ్ర స్థాయిలో బెదిరించారని అన్నారు. నాలుగు రోజుల క్రితం హైదరాబాద్‌లో సాయంత్రం అరెస్టు చేసి మరుసటి రోజు ఉదయం వరకు కనీసం ఆహారం కూడా ఇవ్వలేదన్నారు. రాత్రి వేళ మహిళను పోలీసు స్టేషన్‌లో ఉంచకూడదన్న నిబంధనలను పాటించలేదన్నారు. తాము చెప్పినట్టు వినకపోతే కృష్ణవేణి భర్తపై గంజాయి కేసు పెడతామని బెదిరించినట్టు తెలిపారు. మహిళ అని కూడా చూడకుండా అసభ్యంగా ప్రవర్తించిన సిఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళల జోలికి వస్తే ఒప్పుకోనని చెబుతున్న చంద్రబాబు నాయుడు ఈ కేసు విషయంలో ఏం చెబుతారని ప్రశ్నించారు. లోకేష్‌పైనా అంబటి రాంబాబు విమర్శలు గుప్పించారు.

'భారత రాజ్యాంగ పరిరక్షణ - మన కర్తవ్యం'పై రేపు సదస్సు

ప్రజాశక్తి - పెదనందిపాడు

భారత రాజ్యాంగ పరిరక్షణ - మన కర్తవ్యం అనే అంశంపై సోమవారం సాయంత్రం 6 గంటలకు స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం సదస్సు నిర్వహించనున్నట్లు విజ్ఞాన కేంద్రం కన్వీనర్ డి.రమేష్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సుకు ప్రదానవక్తగా మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు హాజరవుతారని పేర్కొన్నారు.

ఉచితంగా కృత్రిమ కాళ్ల పంపిణీ

ప్రజాశక్తి - తెనాలి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీపాదం పేరిట ఉచితంగా కృత్రిమ కాళ్ల పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా 3150 గవర్నర్ శరత్ చౌదరి, గవర్నర్ ఎలెక్ట్ డాక్టర్ ఎస్వీ రాంప్రసాద్ వెల్లడించారు. స్థానిక కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేకమైన కృత్రిమ కాళ్ళను కాలు కోల్పోయిన వారికి ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కృత్రిమ కాలును ఉపయోగించి నడవడం, మెట్లు ఎక్కడం, కాలును మడిచి కూర్చోవడం వంటి దైనందిన కార్యకలాపాలను చేసుకోవచ్చన్నారు. కాలు లేని వికలాంగులు 7207403150 నంబర్‌కు ఫోన్ చేసి వారి వివరాలను, ఫోటోలను జత చేసి కృత్రిమ కాలును ఉచితంగా పొందడం కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చనని చెప్పారు. ముందుగా రిజిస్టర్ చేసుకున్న వారికి జూన్ 9 నుండి 15 వరకు మంగళగిరి ఐవిటిఆర్ డిగ్రీ కళాశాలలో జరిగే శిబిరంలో కృఅత్రిమ కాళ్లు ఉచితంగా అందజేస్తారన్నారు. కార్యక్రమంలో రవి వడ్లమాని, రత్న ప్రభాకర్, రమేష్ వంగల, తాళ్ల రాజశేఖర్ రెడ్డి, గాజుల శ్రీనివాసరావు, సెక్రటరీ అందే మురళీమోహన్రావు, ప్రాజెక్ట్ చైర్మన్ అనిల్ చక్రవర్తి, ప్రెసిడెంట్ ఎలక్ట్ ప్రగడ రాజశేఖర్, సెక్రటరీ ఎలెక్ట్ పి.నిరంజన్‌గుప్తా పాల్గొన్నారు.

రొంపిచర్లలో స్వచ్ఛ ర్యాలీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : మండల కేంద్రం రొంపిచర్లలో శనివారం స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ ర్యాలీ నిర్వహించారు. ప్రతి నెలా మూడవ శనివారం జరిగే స్వచ్ఛత దినోత్సవం నిర్వహణలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామస్థులకు పరిసరాల శుభ్రత, వ్యక్తిగత శుభ్రత గురించి అవగాహన కలిగించారు. ఎండిఓ కె.మృత్యుంజయబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి నెలా మూడవ శనివారం స్వచ్ఛత దినోత్సవం నిర్వహిస్తుందని అన్నారు. ఇ-వ్యర్థాలు ఇళ్లల్లో ఉండకుండా పారవేయాలని అన్నారు. కార్యక్రమంలో ఇఓపిఆర్డీ సతీష్, ఎపిఓ ప్రసాద్, గ్రామ సర్పంచ్ టి.జయమ్మ, మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి, గ్రామ కార్యదర్శి నాగేశ్వరరావు, హైస్కూల్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని ఏఎం రెడ్డి కళాశాలల సెక్రటరీ అట్లూరి శాంతి శ్రీనివాస రెడ్డి అన్నారు. నరసరావుపేట మండలంలోని పెట్లూరువారిపాలెం గ్రామ పరిధిలో గల ఏఎంరెడ్డి స్మారక ఫార్మసీ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి కాపాడు కోవాలన్నారు. భూ మండలంపై కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు వర్షాలు పడేందుకు విపత్తుల సమయంలో చెట్లు ఉపయోగపడతాయన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. భార్గవభూషణ్‌రావు మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ జరుగుతున్న క్రమంలో మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి డాక్టర్ డి. అశోక్ కుమార్ రెడ్డి, కళాశాల డీన్ డాక్టర్ లక్ష్మీ సురేఖ, విభాగాధిపతులు పాల్గొన్నారు

తిరుమల నర్సింగ్ హోమ్‌లో అవగాహన

ప్రజాశక్తి - వినుకొండ : అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా వినుకొండ అగ్నిమాపక కేంద్రం కేంద్ర అధికారి, సిబ్బంది వినుకొండ పట్టణంలోని తిరుమల నర్సింగ్ హోమ్ హాస్పటల్ సిబ్బందికి అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు రోగులను ఏ విధంగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలి, మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమం లో వినుకొండ అగ్నిమాపక కేంద్ర అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల చోరీ కేసుల్లో 33 బైకులు స్వాధీనం

ప్రజాశక్తి - అచ్చంపేట

దొంగతనాలు వత్తిగా చేసుకొని బైకులు దొంగిలించిన ఇరువురు ముద్దాయిలపై అచ్చంపేట పోలీసులు కేసు నమోదు చేశారు ఈ సందర్భంగా అచ్చంపేట సిఐ పి. శ్రీనివాసరావు శనివారం ఏర్పాటు చేసిన విలేకరులతో సమావేశంలో మాట్లాడుతూ ఎడ్లపాడు మండలం లింగారావుపాలెం గ్రామానికి చెందిన యుతం, వీరభద్రరావు గతంలో బైకు దొంగతనాలు చేస్తూ పట్టు పడ్డాడని ఇతనిపై అయినవోలు పోలీస్ స్టేషన్ లో19 కేసులలో 33 బైకులు స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసినట్లు పాత రికార్డులు ఉన్నాయి అన్నారు సబ్ జైలు నుంచి బయటికి వచ్చిన తర్వాత అక్కడనుండి బెల్లంకొండ మండలం నాగిరెడ్డి పాలెంలో నివాసం ఉంటున్న వీర భద్రరావు అచ్చంపేట మండలం కొండూరు గ్రామానికి చెందిన చొప్పవరపు శ్రీనివాసరావుతో కలిసి ద్విచక్ర వాహనాలు దొంగలించడం మరలా ప్రారంభించారు. ఈ క్రమంలో దొంగలించిన బైకులు శ్రీనివాసరావు ఇంటి సమీపంలో ఉన్న ఖాళీ స్థలంలో వాటిని ఉంచారు రెండు రోజుల కిందట అచ్చంపేటలో పోలీసుల వాహనాల తనిఖీల్లో భాగంగా వీరి



పట్టుబడిన వాహనాలు, ముద్దాయిలతో అచ్చంపేట పోలీసులు

వద్దనున్న బైకు సంబంధించి సరైన పత్రాలు లేకపోవడం వీళ్ళ మాటల్లో అనుమానంతో పోలీసులు వీరి ఇరువురిని అదుపులోనికి తీసుకొని విచారించారు కొండూరుకు చెందిన శ్రీనివాసరావు ఇంటి సమీపంలో ఉన్న 14 బైకులను అచ్చంపేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు వాహనాలను పోలీస్ స్టేషన్ తరలించారు. వాటి విలువ సుమారు 5 లక్షల ఉంటుందంటూ సిఐ పి శ్రీనివాసరావు విలేకరులతో తెలిపారు క్రైమ్ నెంబర్ 61/2025- 303(2) బి ఎన్ ఎస్ సెక్షన్ కింద కేసు నమోదు చేసి ముద్దాయిలను కోర్టులో హాజరు పరిచినట్లు ఆయన వివరించారు.

ఎలక్ట్రికల్ వ్యర్థాలతో మానవాళికి ముప్పు : పల్నాడు జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఎలక్ట్రికల్ వ్యర్థాల రీసైక్లింగ్ (ఇ - వేస్ట్) పై అవగాహన కోసం ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించిన ర్యాలీలో కలెక్టర్ పి. అరుణ్ బాబు ఆర్డిఓ కె.మధులత, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారు. మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ ను సందర్శించారు. ఎమ్మెల్యే మట్టి ప్రమిదలు, కలెక్టర్ మట్టి నీటి సీసాని, ఆర్డిఓ బలవర్ధకమైన ఆహార పదార్థాలను కొనుగోలు చేశారు. వారు మాట్లాడుతూ ఎలక్ట్రికల్ వ్యర్థాలను చెత్త బుట్టలలో వేయడం వలన అవి మానవాళికి ఎంతో ముప్పు కలిగిస్తున్నాయని, తద్వారా పర్యావరణంపై ప్రభావం పడుతుందన్నారు. ఎలక్ట్రికల్ వ్యర్థాలను బహిరంగంగా కాల్చడం వలన వాటిలోని రసాయనాలు పొగ రూపంలో విడుదలై క్యాన్సర్, మూత్ర పిండాలు, నరాలు, కాలేయ వ్యాధులకు గురవుతున్నారన్నారు. ప్రజలు వాటిని చెత్తగా చూడకుండా మరోకసారి వినియోగించుకునేలా రీ సైక్లింగ్ కు ఉపయోగించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం. జస్వంతరావు, ఎం.ఇ, శానిటరీ ఇన్స్పెక్టర్స్, టీ.పీ.ఓ, మున్సిపల్, సచివాలయ, మెప్మా సిబ్బంది, ఆర్.పిలు, సీనియర్ సిటిజన్స్, యన్.జి.ఓస్ తదితరులు పాల్గొన్నారు.

పాత గొడవలు నేపథ్యంలో దాడి - ముగ్గురికి తీవ్ర గాయాలు

జమ్మలమడక ఘటనపై ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం

ప్రజాశక్తి - మాచర్ల

పాత గొడవలు నేపథ్యంలో జరిగిన దాడిలో ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన మాచర్ల మండలం జమ్మలమడక గ్రామంలో చోటు చేసుకొంది. గ్రామానికి చెందిన జలసూత్రపు శ్రీకాంత్, పవన్, నరసింహారావుపై అదే గ్రామానికి చెందిన మల్లెల శ్రీను మరో ముగ్గురు కలిసి కర్రలతో దాడులు చేశారు. దాడిలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వీరు మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రులో చికిత్స పొందుతున్నారు. మాచర్ల రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.



గాయపడిన వారిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

శనివారం మాచర్ల ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందు తున్న జమ్మలమడక గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకు లను ఎమ్మెల్యే జూలకంటి పరామర్శించారు. గ్రామంలో కొంతకాలం గా వైసిపి మూకలు టీడీపీ నాయకులు, కార్యకర్తలపై కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని, అది మంచి పద్ధతి కాదని ఎమ్మెల్యే హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఐదు సంవత్సరాలుగా మాచర్ల నియోజక వర్గంలో సృష్టించిన అరాచకం, దౌర్జన్యం, దాడులు, అవినీతి కేసుల్లో జీవితాంతం జైల్లో ఉంటారని, ఆయనతోపాటు వైసిపి నాయకులను, కార్యకర్తలను తోడు తీసుకొని వెళ్లేందుకే పల్లెల్లో అలజడులను సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట మాచర్ల పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



మేజిస్ట్రేట్ ఎదుట నిందితులను హాజరు పర్చిన ఎక్సైజ్ పోలీసులు

సారా కేసుల్లో నలుగురు బైండోవర్

ప్రజాశక్తి - మాచర్ల

నాటుసారాయి నిర్మూలన కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవోదయం కార్యక్రమంలో భాగంగా ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మాచర్ల పట్టణము, మండల పరిధిలోని చింతల తండా గ్రామానికి చెందిన పాత నాటుసారా కేసులలోని నలుగురు నిందితులను మాచర్ల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కిరణ్ కుమార్ వద్ద బైండోవర్ చేయటం జరిగిందని ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ తెలిపారు. నాటుసారా తయారీ, అమ్మకాలు సాగించే వారిపై కఠినంగా వ్యవహరిస్తున్నట్లు పేర్కొన్నారు. స్వచ్ఛందంగా సారా తయారీ, సారా తాగే అలవాటును మానుకోవాలని సూచించారు.

ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ :

స్వాతంత్ర్య సమర యోధుడు, గొప్ప సంఘ సంస్కర్త గౌతు లచ్చన్న అని పల్నాడు జిల్లా గౌడ సంఘం వైస్ ప్రెసిడెంట్ కొండలు గౌడ్ అన్నారు. కొండలు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం లచ్చన్న వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న గౌతు లచ్చన్న విగ్రహా నికి పూలమాలలు వేసి ఘనంగా



గౌతు లచ్చన్నకు నివాళి అర్పిస్తున్న గౌడ నాయకులు

నివాళులర్పించారు. అనంతరం కొండలు గౌడ్ మాట్లాడుతూ నాటి తెల్లదొరలతో ఎదురీది పోరా డిన మహానీయుడు గౌతు లచ్చన్న అని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి మరువలేని దన్నారు. ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శమన్నారు. కార్యక్రమంలో నర్సింగ్ సత్యం గౌడ్, ఉప్పలపాటి సైదులు గౌడ్, ఉప్పలపాటి హను మంతు గౌడ్, బత్తిన వెంకటేశ్వర్లు, పోతునూరి పిచ్చయ్య గౌడ్, గాలి వెంకట కోటేశ్వరరావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న న్యాయమూర్తి

లోక్ అదాలత్‌లో ఇచ్చేది అంతిమ తీర్పు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

లోక్ అదాలత్ లో ఇచ్చే తీర్పు (అవార్డు) అతిమ తీర్పు అని సత్తెనపల్లి మండల న్యాయసేవాధికార కమిటీ చైర్మన్ మరియు సత్తెనపల్లి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వి.విజయకుమార్ రెడ్డి అన్నారు. సత్తెనపల్లి పట్టణంలోని అగ్రికల్చర్ మార్కెటింగ్ యార్డ్ ఆవరణలో ఉన్న సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాల్లో మే 10వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో సత్తెనపల్లి న్యాయస్థాన పరిధిలో ఉన్న అన్ని కోర్టులో ఉన్న రాజీ పడదగిన కేసులు అన్ని ఎక్కువగా రాజీ అయ్యేలా చూడాలని పోలీసులలను శనివారం ఆదేశించారు. ముందుగా ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న క్రిమినల్ కేసులు రాజీ పడదగిన కేసులు ఎన్ని ఉన్నాయి అనే అంశాల పై ఆయా స్టేషన్‌ల ఎస్.హెచ్.ఓలతో సమీక్ష నిర్వహించారు. అనంతరం సత్తెనపల్లి న్యాయస్థాన పరిధి లో ఉన్న అన్ని మండల తహసీల్దార్‌లతో సివిల్ వివాదాలు తదితర అంశాలపై సత్తెనపల్లి ఆర్.డి కార్యాలయం ఏవో మాట్లాడారు కార్యక్రమంలో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఏ.తౌషీద్ హుస్సేన్,1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)పి.ప్రియదర్శిని ండవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మహ్మద్ గౌస్ పాల్గొన్నారు. సత్తెనపల్లి ఎ.జీ.పి షేక్ బాలి సైదా, తహసిల్దార్లు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థులకు జ్ఞాపికను అందజేస్తున్న లక్ష్మీనారాయణ, తదితరులు

విద్యతోనే ఉన్నత భవిష్యత్తు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

విద్యాతోనే ఉన్నత భవిషత్లకు మార్గం సుగమమం అవుతుందని ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జక్కుల లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం ఆయన సంఘం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఆరోవ తరగతి నుండి తొమ్మిదోవ తరగతి చదువుతున్న విద్యార్థుల అభినందన సభ ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మాధవిలత అధ్యక్షత సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యలో నూతన పరిణామాలు చోటుచేసుకున్నాయి. 50 మంది విద్యార్థులకు జ్ఞాపికతో పాటు పెన్ను కొంత నగదును అందించారు. కార్యక్రమలో ప్రధాన కార్యదర్శి కెబిఅర్జె ప్రసాద్, పోతలూరయ్య, రామకోటయ్య, బొడ్డు రామారావు, మల్లేశ్వరావు, సుబ్బారావు, శివపార్వతి ఉన్నారు.

నేడు వ్యవసాయ శాఖ మంత్రి పర్యటన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సత్తెనపల్లిలో పర్యటిస్తారని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. సత్తెనపల్లి మండలంలోని గుడిపూడి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం సత్తెనపల్లి పట్టణంలో ఎన్టీఆర్, కోడెల శివప్రసాద్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. మార్కెట్ యార్డు పాలకవర్గ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. అచ్చెన్నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పేదల పాలిట ఆపన్న హస్తం సీఎం సహాయనిధి

ప్రజాశక్తి - వెల్దుర్తి

ఆపదలో ఉన్న పేద ప్రజల పాలిట ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శనివారం వెల్దుర్తి క్యాంప్ కార్యాలయంలో 33 మంది లబ్ధిదారులకు రూ. 30 లక్షల 72 వేలు విలువ చేసే నగదు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీలపై రాజకీయ వేధింపులు ఆపాలని సిఐటియు ధర్నా

ప్రజాశక్తి - వినుకొండ

ఐసిడిఎస్ వినుకొండ ప్రాజెక్టు పరిధిలోని నూజెండ్ల, శావల్యాపురం మండలాల్లో కూటమి ప్రభుత్వం రాజకీయ వేదింపులతో అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లను తొలగించే ప్రయత్నాన్ని ఆపాలని పల్నాడు జిల్లా అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) కార్యదర్శి జి. మల్లేశ్వరి డిమాండ్ చేశారు. అంగన్వాడీలపై రాజకీయ వేధింపులను ఖండిస్తూ శనివారం వినుకొండ ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశ్వరి మాట్లాడుతూ ఫేకు సర్టిఫికెట్ల పేరుతో సోకాస్ నోటీసులు ఇవ్వడం, సూపర్వైజర్లు సందర్శించిన నెల తర్వాత అమౌంట్ ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా విజయవాడ ధర్నాకి మార్చి 10న పిలుపునిస్తే అదేరోజు ప్రాజెక్టు పరిధిలో సెక్టార్ మీటింగ్ పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అంగన్వాడి వర్కర్లకు యాప్లు ఇబ్బందికరంగా మారాయని, పోషణ ఒకార్డు పేరుతో సాయంత్రం 5 నుండి 9 గంటల వరకు ఎమ్మెల్యే ఆఫీసులో కూర్చోబెట్టి పని చేయడం విడ్డూరం అన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఇలాంటి సమావేశాలు జరగటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది అన్నారు. గతంలో అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి 42 రోజులు సమ్మె చేస్తే అధికారంలోకి రాగానే అంగన్వాడీల జీతాలు పెంచుతామని హామీ ఇచ్చి కూటమి నేతలు మరిచారన్నారు. రాజకీయ వేధింపులను అరికట్టాలని ఐసిడిఎస్ కార్యాలయంలో సూపర్వైజర్ కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే. హనుమంత్ రెడ్డి, ప్రాజెక్టు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బి శ్రీదేవి, గంగినేని పద్మ, వెంకటరత్నం నూజిల్ల శావల్యాపురం వర్కర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.



ధర్నా నుద్దేశించి మాట్లాడుతున్న మల్లేశ్వరి

మాదిపాడు కృష్ణా నదిపై వేగంగా కొనసాగుతున్న బ్రిడ్జి పనులు

ప్రజాశక్తి - అచ్చంపేట

పల్నాడు జిల్లా, ఎన్టీఆర్ జిల్లాల కలుపుతూ అచ్చంపేట మండలం మాదిపాడు గ్రామం వద్ద కృష్ణా నదిపై నిర్మిస్తున్న వంతెన పనులు చురుగ్గా సాగుతున్నాయి నాబార్డు నిధులు ద్వారా కోట్లు 60, 50 లక్షల వ్యయంతో ఈ వంతెన నిర్మాణాన్ని ప్రభుత్వ నిర్మిస్తుంది. వల్లభ కాంట్రాక్ట్ నిర్వాహకులు వంతెన నిర్మాణం మొత్తం 14 పిల్లర్లతో 460 మీటర్ల పొడవుగా3 లైన్లో వచ్చే విధంగా నిర్మాణాన్ని చేపడుతున్నారు దానిలో భాగంగా మాదిపాడు వైపు నిర్మిస్తున్న మొదటి పిల్లర్ రాడ్ బైండింగ్ పూర్తి చేసుకొని కాంక్రీట్ పనికి సిద్ధమైంది. రెండవ పిల్లర్ నదిలో నేలమట్టం తీసి పిల్లర్ వేసేందుకు సిద్ధం చేశారు. ఈ వంతే నిర్మాణానికి రెండు జిల్లాల సంబంధించి 13.45 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించింది పల్నాడు జిల్లా వైపు 4.45ఎకరాలు ఎన్టీఆర్ జిల్లా వైపు తొమ్మిది ఎకరాలు భూమిని సేకరించారు సుమారు రెండు కిలోమీటర్ల వరకు వంతెన నిర్మాణం కొనసాగుతోంది. వంతెన నిర్మాణం పనులు చేపట్టడంతో భూములకు ధరల పెరుగుతున్నాయి. నల్గొండ, ఖమ్మం జిల్లా నుండి పల్నాడు, గుంటూరు జిల్లాల వైపుకు వెళ్లేందుకు విజయవాడ మీదుగా రావలసి ఉండగా ఈ వంతెన నిర్మాణంతో 60 కిలోమీటర్ల దూరం తగ్గనుంది రెండు సంవత్సరాల్లో బ్రిడ్జి పనులు పూర్తి కావచ్చు అంటూ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులు

ఈ-వ్యర్థాల కాలుష్యంతో ముందు తరాలకు ముప్పు : ఎంపీ

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రంలో ఎక్కడపడితే అక్కడ గుట్టలుగా పేరుకుని పోతున్న ఈ వ్యర్థాలతో భవిష్యత్ తరాలకు తీరని చేటని, సమర్థ నిర్వహణ పరిష్కారమని పిలుపునిచ్చారు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ లావు శ్రీకష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి. వినుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ దివస్‌లో ఎంపీలావు శ్రీకష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజ నేయులు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు. ఈ-వేస్ట్ కలెక్షన్ సెంటర్‌ను ఎంపీ లావు, చీఫ్‌విప్ జీవీ ప్రారంభించారు. అధ్యాపకులు, విద్యార్థులు, కూటమినేతలతో కలిసి పరిసరాలలో చెత్త శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీ లావు ప్రతి ఇంట్లో ఈ-వేస్ట్‌ను సమర్థంగా నిర్వహించుకోవాలన్నారు. చీఫ్‌విప్ జీవీ మాట్లాడుతూ ఆరోగ్యం బావుం డాలంటే ముందు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ పరిశుభ్రత ప్రాధాన్యతను పిల్లలకు విద్యార్థి దశ నుంచే తెలియజేయాలన్నారు. స్వచ్ఛ దివస్ ఒక సామాజిక కార్యక్రమం అని.. ప్రభుత్వాలు ఒక్కటే ఈ పని చేయలేవన్నారు. ఇంట్లోని వ్యర్థాలు వేరు చేసి ఇవ్వాలని, ఇంట్లో చెత్తను కాల్వల్లో వేయకూడదని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ ఎం సుభాష్ చంద్రబోస్, ఇస్మాయిల్, విద్యాశాఖ అధికారి జఫరుల్లా పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ విభాగం ద్వారా రాజుపాలెం మండలంలోని కొండమోడు గ్రామంలో శనివారం నెల రోజుల ఉచిత జూట్ ఉత్పత్తుల తయారీ శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ డైరెక్టర్ బి. బబిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాగార్జున విశ్వవిద్యాల యం ఉన్నత విద్యను అందించడంతో పాటుగా అనేక సామాజిక సేవ శిక్షణ కార్యక్రమాల కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబులిటీ ద్వారా నిర్వహిస్తుందని తెలిపారు. ఉచిత శిక్షణ పొందిన మహిళలకు ధ్రువీకరణ పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. శిక్షణను వదిలేయ కుండా మహిళలు స్వయం ఉపాధికి ఉపయోగించుకోవాలన్నారు.నెల రోజు ల శిక్షణా తరగతులు 15 రకాల ఉత్పత్తులను శిక్షణ ద్వారా తయారు చేసినారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ సీనియర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మండూరు వెంకటరమణ శిక్షకురాలు పి. దుర్గా మరియు పీఎస్ఆర్ విద్యాసంస్థల కొండమోడు డైరెక్టర్స్ కోనేటి నరసింహారావు బాడిశ మస్తాన్ రావు పాల్గొన్నారు.



చీపురుతో చెత్తను ఊడుస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ అమరావతి

ప్రజాశక్తి-అమరావతి

అమరావతి మ్యూజియం సెంటర్ నుంచి గాంధీ విగ్రహం వరకు జరిగిన ర్యాలీలో పాల్గొని స్థానికులతో కలిసి చీపురుతో పరిసరాలను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ శుభ్రం చేశారు. అనంతరం మాట్లాడుతూ 2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన విజన్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. గతంలో అమరావతి రోడ్లు మొత్తం కూడా పరిశుభ్రంగా ఉండేవని ఇంకా మెరుగుపరిచేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్న ఎమ్మెల్యే అమరావతిని టెంపుల్ టౌన్ హెరిటేజ్ టౌన్ గా తయారు చేయడం కోసం ప్రణాళిక సిద్ధం చేశామన్న ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎండిఓ పార్వతి , మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది విష్ణు మండల నాయకులు పాల్గొన్నారు.

జెఇఇ మెయిన్స్‌లో వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

శనివారం విడుదలైన జెఇఇ మెయిన్స్ ఫలితాలలో తమ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటి జాతీయ స్థాయిలో మంచి ర్యాంకులు సాదించారని నరసరావుపేట వాగ్దేవి కళాశాలల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ విద్యార్థి ఆర్.జాస్పర్ జాతీయ స్థాయిలో 650 వ ర్యాంక్ సాదించి కళాశాలకు పల్నాడు జిల్లాకు పేరు ప్రఖ్యాతులు సాధించారన్నారు. ఏ. సాయి కుమార్ 1200, గుండాల సిరి 1545, కె.మహేష్ బాబు 4155, ఆర్ మోహన 5250, జి.యువరాజ్ 7245 ర్యాంకులు సాధించారన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రతిభ జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

రేపు టౌన్‌హాలులో గ్రీవెన్స్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక రేపు పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణం ప్రకాష్ నగర్ లోని భువనచంద్ర టౌన్‌హాల్ వేదికగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించ నున్నామని కలెక్టర్ పి.అరుణ్ బాబు తెలిపారు. సాధారణంగా కలెక్టరేట్ లో నిర్వహించే పీజీఆర్ఎస్ వేదిక మార్పును ప్రజలు గమనించుకోవాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా ఈ దఫా నరసరావుపేట నియోజకవర్గాన్ని ఎంపిక చేశామన్నారు.

6వ ఫైనాన్స్ రాష్ట్ర కమిటీ సభ్యుడుగా మున్సిపల్ చైర్మన్ పోలూరి

ప్రజాశక్తి - మాచర్ల

16వ ఫైనాన్స్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు ఎంపికయ్యారు. ఈ మేరకు తిరుపతిలో కలెక్టరేట్ భవన్ లో కేంద్ర కమిటీ సభ్యుల చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలూరు నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రంలో 101 మున్సిపాలిటీలకు గాను 15 మందిని 10 మంది సభ్యులను ఎంపిక చేయడం జరిగిందని, వారిలో నలుగురు మేయర్లు కాగా మిగతా 11 మంది మున్సిపల్ చైర్మన్లుగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి నేతత్వంలో మాచర్ల పట్టణాభివృద్ధికి పాటుపడుతున్నట్లు పేర్కొన్నారు. తన ఎంపికకు కృషి చేసిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డికి కతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ముదిశెట్టి శ్రీనివాసరావుతో పాటు ఆ పార్టీ నేతలు గట్ల కోటిరెడ్డి, చందు గౌడ్ పాల్గొన్నారు.



సర్టిఫికెట్ అందుకుంటున్న చిన్నారులు

శ్రీరామ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి - వినుకొండ

మండల కేంద్రమైన శావల్యాపురంలోని శ్రీరామ పబ్లిక్ స్కూల్ ప్రీ ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఉత్సాహభరితంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సేవలు మండల విద్యాశాఖ అధికారి ఎం సాంబశివరావు మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాల బోధనతో పాటు కో కర్క్యులర్ కార్యక్రమాలు నిర్వహించడం వలన ఉత్తమ పౌరులుగా ఎదుగుతారు. పాఠ శాల 25 సంవత్సరాల ప్రస్థానంలో సమాజం, ప్రకృతి ఒంటి అంశాలు నేర్పించడం ద్వారా మంచి పౌరులుగా ఎదుగుతారని ఆయన చెప్పారు. ప్రముఖ చేతి రాత నిపుణులు సోమేపల్లి వెంకట సీతారామయ్య ప్రసంగిస్తూ ప్రాథమిక దశలోనే విద్యార్థికి మెలుకువలు నేర్పించాలని ఆయన చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల చేత విద్యతో పాటు తగిన శారీరక శ్రమను కూడా అలవాటు చేయాలని చెప్పారు. పాఠశాల ప్రిన్సిపాల్ రత్నకుమారి, కరస్పాండెంట్ కె.వి.ఆర్ మోహన్ చందు పాల్గొన్నారు.

13వ రోజుకు చేరిన క్లాప్ ఆటో డ్రైవర్ల సమ్మె


సమ్మె శిబిరంలో ఉన్న క్లాప్ ఆటో డ్రైవర్లు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ క్లాప్ ఆటో డైవర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట జరుగుతున్న సమ్మె శనివారం నాటికి 13వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ మాట్లాడుతూ అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. నెలకు 12,500 రూపాయలు తక్కువ వేతనంతో పనిచేస్తున్నారని, 24 వేల ఐదువందల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. 16 నెలలుగా ఈఎస్ఐ, వంటి సౌకర్యాలు అమలు చేయడం లేదని విమర్శించారు. ఐడి కార్డులు ఇవ్వడం లేదని అన్నారు. ఆప్కాస్ లో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మె 13 రోజులుగా జరుగుతున్నప్పటికీ అధికార యంత్రాంగం పట్టించుకో వడంలేదని విమర్శించారు. ఇదేవిధంగా సమ్మె కొనసాగితే పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లాప్ ఆటో డ్రైవర్ల యూని యన్ అధ్యక్షులు డి రవి, కార్యదర్శి ఎం రవి, యూనియన్ నాయకులు ఎం.యోహన్, జె శ్రీకాంత్, ఆర్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

విజనరీ సిఎంకు జన్మదిన శుభాకాంక్షలు : గట్టుపల్లి సుబ్రమణ్యం

ప్రజాశక్తి - చేబ్రోలు



విజనరీ లీడర్, తెలుగుదేశం పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా శనివారం స్థిరాస్తి వ్యాపారస్తుడు మరియు వింధ్యశ్రీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ గట్టుపల్లి సుబ్రహ్మణ్యం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలోని అనేక గ్రామాలలో (బ్యాడ్మింటన్) షటిల్ గేమ్ క్రీడా బలఅందాలను తయారు చేశారు. ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో రాష్ట్ర ప్రజలకు మరిన్ని అభివఅద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందించి స్వర్ణాంధ్ర 2047 ఫలితాలను రాష్ట్ర ప్రజలు అందించాలని ఆకాంక్షిస్తూ... ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు..

గుండిమెడ క్వారీలో నేటి నుంచి ఇసుక సరఫరా ప్రారంభం

తాడేపల్లి - రూరల్

తాడేపల్లి మండలం గుండిమెడ క్వారీ నుంచి ఇసుక సరఫరా ఆదివారం నుండి నుంచి ప్రారంభం కానుందని జితిన్ మినరల్స్ నిర్వాహకులు శనివారం తెలియజేశారు. ఇసుక సరఫరా పారదర్శకంగా అమలు చేసి ప్రజలకు ఇసుకను అందిస్తామన్నారు. వాహన సామర్థ్యాన్ని బట్టి ధరలు ఉంటాయని తెలిపారు. ఆన్ లైన్ ద్వారా బుకింగ్ చేసుకున్న వారికి తొలి ప్రాధాన్యత ఉంటుదని జితిన్ మినరల్స్ నిర్వాహకులు తెలియజేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి

ప్రజాశక్తి - కొల్లిపర

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన అందుతుందని మున్నంగి క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు అప్పారావు అన్నారు శనివారం కొల్లిపర మండలం మున్నంగి మండల పరిషత్ రెగ్యులర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాము ఆధ్వర్యంలో 5వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం జరిగింది అప్పారావు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు మున్నంగికి చెందిన దాత ఆళ్ల గోపిరెడ్డి స్కూలులోని నాలుగు ఐదు తరగతుల విద్యార్థులకు నగదు ప్రోత్సా హకాన్ని అంద జేశారు. ఒకటి రెండు మూడు తరగతుల విద్యార్థులకు నగదు ప్రోత్సాహంగా చేశారు . ఉపాధ్యాయిని సోమరౌతు లక్ష్మీ కమల , ఉపాధ్యాయుడు సాంబశివరాజు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సర్ధార్ గౌతు లచ్చన్నకు ఘన నివాళి

ప్రజాశక్తి - మంగళగిరి


సర్దార్ గౌతు లచ్చన్నకు నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

స్వాతంత్ర్య సమరయోధులు, బడుగు బలహీన వర్గాల నాయకుడు సర్దార్ గౌతు లచ్చన్న 20వ వర్ధంతిని మంగళగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణ బీసీ సెల్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సర్ధార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దానబోయిన సుందరావు యాదవ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, గుంటూరు పార్లమెంటరీ సాధికార సమితి సగర కన్వీనర్ పందేటి తిరుపతయ్య, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సుభాని, పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షుడు పేరం ఏడుకొండలు, గుంటూరు పార్లమెంటరీ పద్మశాలియ సాధికార సమితి సభ్యులు జొన్నాదుల బాలకృష్ణ, అమరావతి రైతు జేఏసీ నాయకులు ఆకులు ఉమామహేశ్వరరావు, పట్టణ బీసీ సెల్ ఉపాధ్యక్షులు రుద్ర మురళీకృష్ణ, కార్యదర్శి ఒడిశా నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల పానకాలు, పలగాని శివ ప్రసాద్, నీలం అంకారావు, కోలా శ్రీనివాసరావు, తోట కరుణ్ కుమార్, సాయినాథం శ్రీనివాసరావు, కోపూరు రాంబాబు, సిహెచ్ శివయ్య, మర్రి ఏసుబాబు, ఆకురాతి లక్ష్మణ్, తాడిపోయిన వెంకటేశ్వరరావు, మేకల సుధీర్, జూపూడి శ్రీనివాసరావు, నక్కా బాల కోటేశ్వరరావు, నక్కా శ్రీనివాసరావు, పఠాన్ మస్తాన్ ఖాన్ పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు : ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్

ప్రజాశక్తి - మేడికొండూరు



గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. మండలంలోని పేరేచర్లలో శనివారం పలు అభివృద్ధి పనులకు ఆయన శనివారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామంలోని పలు ప్రాంతాలలో స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా సిసి రోడ్లు, డ్రెయినేజీలు, వెట్ మిక్స్ రోడ్లు, మొత్తం ఐదు రకాల పనులకు సంబంధించి రూ. 56 లక్షలతో పనులకు శంకుస్థాపన చేశారు. జెడ్‌పిటిసి కె.సిద్ధయ్య, మాజీ జెడ్‌పిటిసి పి.శివన్నారాయణ, సర్పంచ్ డి.రాజ్‌కుమార్, టిడిపి నాయకులు పి.శ్రీనివాస్, కె.కోటేశ్వరరావు, ఎంపిడిఒ పి.పూర్ణశంకరరావు పాల్గొన్నారు.

కేకే హైస్కూల్‌ను సందర్శించిన డిప్యూటీ డిఇఒ

ప్రజాశక్తి - మంగళగిరి



స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా తెనాలి డిప్యూటీ డిఇఓ జి శాంత కుమారి మంగళగిరిలోని కేకే ఎంపియల్ హై స్కూల్ ను శనివారం సందర్శించారు. తదుపరి విద్యార్థులతో ర్యాలీ మరియు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంగళగిరి ఎంఈఓ 2 బాబు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను మరియు ప్రధానోపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

ఎలక్టోరల్ రిఫార్మ్స్, డెమోక్రటిక్ అకౌంటబిలిటీపై ఎఎన్‌యులో జాతీయ సదస్సు

ప్రజాశక్తి - ఏఎన్‌యు



అమరావతి ని సివిల్ సర్వీస్ హబ్ గా మార్చాలనే ఏకైక లక్ష్యంతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమన్వయంతో తక్షశిల ఐఎఎస్ అకాడమీ కృషి చేస్తుందని మేనేజింగ్ డైరెక్టర్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ లక్ష్యసాధనలో భాగంగానే రెండు రోజుల జాతీయ సదస్సును ఏర్పాటు చేసామని ఆయన తెలిపారు. ఈ జాతీయ సదస్సుకు శనివారం ముఖ్యఅతిథిగా ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ విభాగానికి చెందిన సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఐపిఎస్ కె చక్రవర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఇంటర్మీడియట్ తర్వాత డిగ్రీతోపాటు సివిల్స్ సర్వీస్‌కు సిద్ధం అవ్వాలనుకునే వారికి ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో తక్షశిల ఐఎఎస్ అకాడమీ ఆధ్వర్యంలో అందిస్తున్న బిఏ, ఎమ్ఎ పబ్లిక్ పాలసీ అత్యద్భుతంగా ఉందని చెప్పారు. మరో ప్రత్యేక అతిథి గాన రాష్ట్ర పూర్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఐఎఎస్ వివిన్ విష్ణు మాట్లాడారు. జాతీయ సదస్సుకు ఆర్ట్స్ కామర్స్ లా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎమ్ సురేష్ కుమార్ సభాధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వకేట్ నర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ చట్టాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మానవ హక్కులు సాధించుకునే దిశగా అడుగులు వేయాలని యువతకు సూచించారు. విద్యార్థులకు మానవీయ కోణంతో కూడిన భవిష్య నిర్దేశికత్వం ఉండాలన్నారు. ఈ జాతీయ సదస్సులో వర్సిటీ తాత్కాలిక వీసీ కంచర్ల గంగాధరరావు, రిజిస్ట్రార్ జి సింహాచలం విద్యార్థినీ విద్యార్థులు తగిన రీతిలో ఈ విభాగం యొక్క సేవలు వినియోగించుకోవాలని అన్నారు. జాతీయస్థాయిలో ఇంటర్మీడియట్ తర్వాత డిగ్రీతోపాటు సివిల్స్ సర్వీస్ కు సిద్ధం అవ్వాలనుకునే వారికి ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో తక్షశిల ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో అందిస్తున్న బి ఏ ,ఎమ్ ఎ పబ్లిక్ పాలసీ అత్యద్భుతం గా ఉందని చెప్పారు.ఈ విధంగా తక్షశిల సేవలు ఎంతో బాగున్నాయని కొనియాడారు. నాగరాజు విద్యార్థినీ విద్యార్థులు ,అధ్యాపకులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సృజనాత్మకతను వెలికితీసేందుకు పోటీ పరీక్షలు దోహదం

ప్రజాశక్తి - మంగళగిరి

విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు పోటీ పరీక్షలు ఎంతగానో దోహదపడతాయని టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల జరిగిన ఐఎన్ టీఎస్ఓ (ఇంటర్ నేషనల్ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఒలెంపియాడ్) పరీక్షల్లో మంగళగిరి నగరంలోని షరాఫ్ బజారులోని శ్రీచైతన్య టెక్నోస్కూల్ 5వ బ్రాంచ్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈసందర్భంగా శనివారం మెదటి బహుమతి గెలిచిన ఎన్.సాత్విక్ చౌదరి (3వ తరగతి), రెండవ బహుమతి డి. జ్ఞాన జ్యోతి (8వ తరగతి), మూడవ బహుమతి ఎ.చైత్రిక లహరి (6వతరగతి) లను పోతినేని శ్రీనివాసరావు సత్కరించి బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో చైతన్య విద్యాసంస్థల ఏజీఎం మురళీ కఅష్ణ, ఆర్.ఐ జే.రాజేష్, ప్రిన్సిపల్ కే.వాసు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

137వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

ఎ సి సి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు రావలసిన బకాయిల కోసం చేస్తున్న రిలే దీక్షలు శనివారం నాటికి 137 వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో ఎస్కే సుభాని, ఎన్ సుబ్బారావు, వై యెహెూషువ, కె హగ్గయ్య, కె ఆదినారాయణ కూర్చున్నారు. దీక్షలను యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల న్యాయ సమ్మతమైన సమస్యను ప్రభుత్వం ఇప్పటికైనా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 300 కుటుంబాలకు సంబంధించి నా సమస్యను ప్రభుత్వం సీరియస్గా తీసుకొని ఆలోచించవలసిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డి మాణిక్యరావు, ఎం గురవయ్య, వై సాంబశివరావు, టి.దుర్గా భవాని, ఈ సారమ్మ, ఎస్.కె ఇమాంబి, ఎం.శివకుమారి, డి.నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాల్లో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి- గుంటూరు

విద్యాహక్కు చట్టం 2009, సెక్షన్ 12(1) సి ప్రకారం 2025-26 విద్యా సంవత్సరానికిగాను ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశానికి అర్హులైన వారు ఏప్రిల్ 28 నుండి మే 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాశాఖ వెబ్‌సైట్ http//:cse.ap.gov.in లో వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రతి ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలలో 1వ తరగతిలో ప్రతికూల పరిస్థితుల్ని ఎదుర్కొంటున్న, బలహీన వర్గాల విద్యార్థులకు 25శాతం సీట్లు కేటాయించాల్సి ఉంటుందన్నారు. ఐదేళ్ల వయస్సు నిండిన వారికి మాత్రమే 1వ తరగతిలో అడ్మిషన్లు ఇవ్వాలన్నారు. సిబిఎస్ఈ, ఐసిఎస్ఈ, ఐబి సిలబస్ పాఠశాలల్లో ప్రవేశానికి 2025 మార్చి 31 నాటికి, స్టేట్ సిలబస్ పాఠశాలల్లో ప్రవేశానికి జూన్ 1 నాటికి ఐదేళ్లు నిండి ఉండాలన్నారు. మే 16 నుండి 20వ తేదీ వరకూ గ్రామ, వార్డు సచివాలయాల వద్ద ఉన్న డేటాతో పోల్చుకొని అడ్మిషన్లు ఇస్తారన్నారు. ప్రస్తుతం చిరునామా ధృవీకరణ కోసం తల్లిదండ్రుల ఆధార్, రేషన్ కార్డు, ఓటరుకార్డు, భూమి హక్కుల పత్రం, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ జాబ్‌కార్డ్, పాస్‌పోర్ట్, విద్యుత్ బిల్లు, రెంటల్ అగ్రిమెంట్ కాపీ, డ్రైవింగ్ లైసెన్స్, జనన ధృవీకరణ పత్రాలను దరఖాస్తుకు సమర్పించాలన్నారు. మొదటి విడత ఫలితాలు మే 21 నుండి 24వ తేదీల మధ్యలో విడుదల చేస్తారని, సీట్లు పొందిన విద్యార్థుల ప్రవేశాల నిర్ధారణ జూన్ 2న ప్రకటించబడుతుందన్నారు. రెండో విడత ఫలితాలు జూన్ 6న విడుదల చేస్తారని, పూర్తి సమాచారం కోసం 18004257859 9 టోల్‌ఫ్రీ నంబర్‌లో సంప్రదించాలన్నారు.



విద్యాసామగ్రి అందజేస్తున్న సరోజిని

విద్యా సామగ్రి అందజేత

ప్రజాశక్తి-చిలకలూరిపేట

విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని, విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా పట్టుదలతో కృషి చేయాలని ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షురాలు గట్టు సరోజిని అన్నారు. శనివారం క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పండరిపురం కృష్ణ నగర్ 3వ లైన్‌లో ఉన్న సీహెచ్‌వీఆర్ మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో హ్యాపీ స్కూలు కార్యక్రమంలో భాగంగా క్లబ్ సభ్యులు టి లలిత, దండా రమాదేవి అందించిన ఆర్థిక సహకారంతో రూ.8వేల విలువ చేసే పుస్తకాలు, విద్యాసామాగ్రి, స్వీట్ బాక్సులు అందజేశారు. గట్టు సరోజిని మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మాణమవుతుందన్నారు. కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్ కార్యదర్శి నార్నే జయలక్ష్మి, సభ్యులు, దయామయి, బచ్చు సీతారత్నం, స్కూలు హెచ్ ఎం విజయారామ పాఠశాల ఉపాధ్యాయుడు చిట్టిబాబు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కన్నా

ప్రమాణ స్వీకారం ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ పాలకవర్గ ప్రమాణ స్వీకార ఏర్పాట్లను సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ శనివారం పరిశీలించారు. పాలక వర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం జరగనున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులకు నాయకులకు పలు సూచన చేశారు. కార్య క్రమంలో ట ల అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వరావు పాల్గొన్నారు.



బుచ్చిబాబు దంపతులను సత్కరిస్తున్న కలెక్టర్ శ్యాం ప్రసాద్

దార్ల బుచ్చిబాబుకు సత్కారం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రాష్ట్ర ప్రభుత్వ తెలుగుభాష విశిష్ట పురస్కార గ్రహీత డాక్టర్ దార్ల బుజ్జి బాబుకు పార్వతీపురంలో సాహితీల హరి బాల సాహిత్య పురస్కారం, బాల సాహిత్య భూషణ్ బిరుదు మన్యం కలెక్టర్ శ్యాం ప్రసాద్ చేతులమీదుగా అందుకున్నారు. శనివారం జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటి ఆధ్వ ర్యంలో పట్టణంలోని చౌత్ర సెంటర్‌లోని వాసవీ జ్ఞాన మంది రంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్ దార్ల బుచ్చి బాబు దంపతులకు దుశ్శాలువాతో సత్కరించారు. 2025 నూతన సంవత్సర డైరీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ సెల్ ఫోన్లకు అలవాటు పడుతున్న తరుణంలో విద్యార్థుల్లో తన కథల ద్వారా ఉల్లాసాన్ని కలిగించే విధం చేయ డమే కాకుండా సాహితీ పుస్తకాల ద్వారా విద్యార్థులు, యువతను చైతన్య పరుస్తున్నారు. చిలకలూరిపేట ప్రజానీకం గర్వించే విధంగా బాల సాహిత్య భూషణ్ బిరుదు పట్ల సంతోష వ్యక్తం చేస్తున్నామన్నారు.

సమస్యలపై సాకులు చెబితే ఉపేక్షించను : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చిలకలూరిపేట

కూటమిప్రభుత్వ పాలనలో తాను ఎమ్మెల్యేగా ఉండగా నియోజకవర్గంలో తాగునీటి, పారిశుధ్య సమస్యలతో ప్రజలు బాధపడటమేంటని, సమస్యల్ని ఒక్క రోజులో పరిష్కరించి మీరే దగ్గరుండి వారి స్పందన నాకు తెలిసేలా చేయాలని శాసన సభ్యులు ప్రత్తిపాటిపుల్లారావు మున్సిపల్ అధికారులు శనివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛది వస్ కార్యక్రమంలో భాగంగా పట్టణం లో జరిగిన శుభ్రత-స్వచ్ఛత ఆవశ్యకత ర్యాలీ లో పాల్గొన్నారు. అనంతరం ప్రజలు తన దృష్టికి తీసు కొచ్చిన సమస్యలపై ఆయన వారి సమక్షంలోనే యం త్రాంగాన్ని ప్రశ్నించారు. తాగునీటి, పారిశుధ్య సమస్యల్ని కూడా పరిష్కరించకపోతే ఎలాగని, క్షేత్రస్థాయిలో పర్యటించి ఏం జరుగుతుందో తెలుసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనరును ఆదేశించారు. స్వచ్ఛాంధ్రలో భాగంగా



ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుంచి ఎన్.ఆర్.టీ కూడలి వరకు జరిగిన ర్యాలీ అనంతరం ఆయన ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డి.ఈ రహీం, బీజేపీ నాయకులు జయరామిరెడ్డి, టీడీపీ నాయ కులు నె ల్లూరి సదా శివరావు, మద్దుమలా రవి, కందుల రమణ, మురకొండ మల్లిబాబు, కౌన్సిలర్లు, నాయకులు, తెలుగు మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ వ్యర్థాలతో పర్యావరణానికి హాని

మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

ఇ-వ్యర్థాలతో పర్యావరణానికి హాని కలుగుతుందని, గాలి,నీరు, భూమి కలుషితమవు తుందని మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీనివాస సినిమా హాల్ నుండి బస్‌స్టాండ్ సెంటర్ వరకు ఎలెక్ట్రానిక్ వేస్టు కలెక్షన్ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో మానవహారంగా ఏర్పడి, ఇ- వ్యర్థాల వలన కలిగే నష్టాల గురించి వక్తలు వివరించారు. స్వచ్ఛంద్ర కోసం పాటుపడతామంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పోలూరి మాట్లాడుతూ ఈ-వ్యర్థాలు వలన తీవ్రమైన ఆర్యోగ సమస్యలు తలెత్తుతాయన్నారు. ఇ-వ్యర్థాల సేకరణ ర్యాలీలో ప్రాంతీయ డైరెక్టర్ ఎస్. హరికృష్ణ, కమీషనర్ వేణుబాబు, పారిశధ్య కార్యదర్శిలు, ప్రజారోగ్య విభాగం సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

రాజధానికి బస్సు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్ర రాజధాని అమరావతి సచివాలయం వెళ్లేందుకు నరసరావుపేట డిపో నుండి ఆర్‌టిసి బస్సు సౌకర్యం లేక పల్నాడు ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నరసరావుపేట పట్టణ వినియోగదారుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కుంచాల స్వామి అన్నారు. ఈ మేరకు ప్రజా రవాణా అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ నిత్యం ప్రయాణికులు, వివిధ శాఖల ఉద్యోగులు నరస రావుపేట నుండి అమరావతికి ప్రయాణం చేస్తుంటారన్నారు. నరసరావుపేట నుండి గుంటూరు అక్కడ నుండి అమరావతికి వెళ్లే ప్రయాణీకులు సమయానికి గమ్యం చేరలేక నానా ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. నిత్యం నరస రావుపేట నుండి అనేక రకాల పనుల మీద వెళ్ళే ప్రయాణీకులు, సచివాలయంలో పనిచేసే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు నేరుగా అమరావతి వెళ్లేందుకు బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు.

శాంతి ర్యాలీని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

అంజుమన్- ఎ-ఇస్లామియా కమిటీ చేపట్టిన శాంతి ప్రదర్శనలో చిలకలూరిపేట నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లౌకికవాదులు భారత రాజ్యాంగాన్ని గౌరవించేవారు పాల్గొని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఎం.రాధాకృష్ణ శనివారం పిలుపు నిచ్చారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సవరణ చట్టం విషయంలో ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు శాంతియుత ప్రదర్శన ద్వారా తెలియ చెప్పాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి గోవిందు శంకర శ్రీనివాస్ రాష్ట్ర కాంగ్రెస్ మాజీ కార్యదర్శి అనిల్ కుమార్ పటణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.ప్రసన్న మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బేతంచెర్ల రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

అంజుమన్- ఎ- ఇస్లామియా కమిటీ చేపట్టనున్న శాంతి ప్రదర్శనలో చిలకలూరిపేట నియో జక వర్గంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని చిలకలూరి పేట నియోజకవర్గ వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి చేసిందని ముస్లిం మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి షేక్ దర్యావలి అన్నారు. స్థానిక వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మూడు మండలాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాలుష్య రహిత గ్రామాల అభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కాలుష్య రహిత గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఎంపిడిఓ బండి శ్రీనివాసరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సత్తెనపల్లి మండలం గుడిపూడి గ్రామంలో సత్తెనపల్లి ఎంపిడిఓ బండి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛా ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ నెల థీమ్ లిఈ చెకెలి (ఎలక్ట్రానిక్ వ్యర్థాల తొలగింపు) పై కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మమ ఎంపిడిఓ మాట్లాడుతూ క్లాప్ మిత్రా లు ఎలక్ట్రానిక్ వ్యర్థాల ను ప్రతి కుటుంబం నుండి సేకరించాలని, అలా మండలంలోని 25గ్రామాల నుండి సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నందిగామలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రంకు తరలించాలని కోరారు. అనంతరం వాటిని జిల్లా స్థాయికి పంపవలసి ఉంటుందని వెల



గుడిపూడిలో ఈ వ్యర్థాలు సేకరిస్తున్న సిబ్బంది

డించారు. పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ, మానవహారం నిర్వహించి. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ ను చేయించారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఈపిఓఆర్డీ ఏ శ్రీనివాస రెడ్డి, హౌసింగ్ ఏఈ సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రత్తత అవసరం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరమని సత్తెనపల్లి అగ్నిమాపక కేంద్రాధికారి ఎంవిసుబ్బారావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శనివారం బహుళ అంతస్తులు గల వైద్యశాలలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలా ఎదుర్కోవాలో ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా వివరించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ వైద్యశాలల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సెక్యూరిటీకి జాగ్రత్తలు వివరించారు ఫైర్ అలారం ఫైర్ స్మోక్ డిటెక్టర్లను ఏర్పాటు చేయాలన్నారు ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు క్షేమంగా బయటపడేందుకు సరైన ప్రణాళికలను ఏర్పాటు చేసుకొని సురక్షితంగా బయట పడాలని సూచించారు.ఆసుపత్రి నుండి బయటకు వెళ్లే మార్గాల్లో మెట్లు తలుపులు వద్ద ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలన్నారు అగ్ని ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రదేశాలను ముందస్తుగా గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి అగ్నిమాపకేంద్ర సిబ్బంది సీనియర్ లీడింగ్ ఫైర్ మాన్ అలా శ్రీనివాసరావు డ్రైవర్ ఆపరేటర్ సిహెచ్ సాగర బాబు ఫైర్ మాన్లు ఎం మోహన్ బాబు బి.నాగేశ్వరరావు షేక్ బాజీలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఈ-వ్యర్థాలను సేకరించిన అధికారులు

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని 18 గ్రామపంచాయతీల్లో స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా 'ఈ- వేస్ట్' తొలగింపు చర్యలు శనివారం చేపట్టారు. గహాల్లో పాడైపోయిన ఎలక్ట్రానిక్ వస్తువుల వ్యర్థాల వలన కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. యడ్లపాడు మండల ప్రత్యేక అధికారి బాలసుబ్రమణ్యం, ఎంపీడీవో బి. హేమలతాదేవి, ఈవోపీఆర్డీ షేక్‌జాకీర్ హుస్సేన్ చెంఘీజ్ ఖాన్‌పేట గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని బోయపాలెం గ్రామంలో శనివారం పర్యావరణ పరిరక్షణపై భారీ ర్యాలీ జరిగింది. గ్రామం పరిధిలోని స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ర్యాలీలో విద్యార్థులు, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు. బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకొని 'స్వచ్ఛ గ్రామం - ఆరోగ్యమైన జీవితం', 'నీటి సంం‌క్షణ - భవిష్యత్ రక్షణ' వంటి నినాదాలతో గ్రామస్తులను చైతన్య పరచారు. పాఠశాల ప్రిన్సిపల్ దాసరి ప్రభాకర్ మాట్లాడుతూ 'పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యతగా ప్రజలు గుర్తించాలన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయలో స్వచ్ఛాంధ్ర

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహించబడుతున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్.పి కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు శనివారం జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్‌లలో చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కంచి శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ మహా త్మా గాంధీ రెడ్డి, వెల్ఫేర్ ఆర్‌ఐ ఎల్. గోపీనాథ్, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ అధికారుల కార్యాలయాలు, సర్కిల్ ఇన్స్పెక్టర్ల కార్యాలయాలు, అన్ని పోలీస్ స్టేషన్లలో డీఎస్పీలు, సిఐలు, ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రం చేశారు. పోలీసు స్టేషన్‌ల లోపల, ఆవరణలలోనూ పరిసరాలను పరిశుభ్రం చేశారు.

విద్యార్థులు మొక్కలను పెంచే బాధ్యత తీసుకోవాలి : ఎంఇఓ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047లో భాగంగా ప్రతినెల మూడవ శని వారం స్వచ్ఛత వారంగా నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని అందులో భాగంగా స్థానిక డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపా ధ్యాయులు విద్యార్థులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించామని ప్రధా నోపాధ్యాయులు కె. సుధ ప్రకటనలో తెలిపారు. ఈ సంద ర్భంగా చిలక లూరిపేట మండల విద్యాశాఖ అధికారి ఏ. శ్రీని వాసరావు మాట్లాడుతూ విద్యార్థులు మొక్కలు నాటడం వాటిని పరిరక్షించే బాధ్యత చేపట్టాలని విద్యార్థులకు తెలిపారు. పాఠశాల ను పచ్చదనంతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దు కోవాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం పాఠశాల ఆవాస ప్రాంతంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. చెట్లు పెంచాలి -కాలుష్యాన్నివారించాలి, వ్యక్తిగత పరిశుభ్రత -ఆరోగ్య భద్రత, వద్దు వద్దు ప్లాస్టిక్ వద్దు, వంటి నినాదాలతో ర్యాలీ చేపట్టడం జరిగింది. అనంతరం మధ్యాహ్నం భోజనం రిజిస్టర్లు రికార్డులు చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు, యన్ అంజమ్మ. ఐఆర్‌టి టీచర్లు కే విశ్వప్రసాద్ ఎం అప్పారావు. పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఈ-వ్యర్థాలపై గ్రామీణులకు అవగాహన

ప్రజాశక్తి - అచ్చంపేట

స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా పర్యావరణాన్ని, పరిరక్షించండి అంటూ అచ్చంపేటలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శనివారం ఈ వేస్ట్‌పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి ఏడిఏ వి హనుమంతరావు మాట్లాడుతూ గ్రామస్తుల ఇండ్లలో, వ్యాపారస్తులు వ్యర్థాలుగా ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలను అనగా నిరుపయోగంగా ఉన్న టీవీలు ఫ్రిజ్లు, మరి ఇతర ఎలక్ట్రానిక్ పనికిరాని వస్తువులను పంచాయతీ కార్యాలయానికి అంద చేయాలని కోరారు అవగాహన భాగంగా అచ్చంపేట మెయిన్ రోడ్‌లో మానవహారం ఏర్పాటుచేసి ఎంపీడీవో కె శ్రీనివాసరావు, గ్రామాల సర్పంచ్ షేక్ జానీ బాషా పంచాయతీ కార్యదర్శి పంతులు నాయక్, అంగన్వాడీలు ఆశాలు, టిడిపి మండల కన్వీనర్ నందిగామ ఆశీర్వాదం వెనిగండ్ల కోటయ్య, మచ్చ నవీన్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పలుచోట్ల స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్ర ర్యాలీలు






తెనాలిలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న చైర్‌పర్సన్, సబ్ కల్టెర్, కమిషనర్, ప్రతిజ్ఞ చేస్తున్న ఆర్డీవో, దుగ్గిరాల, చేబ్రోలులో ఈ-వ్యర్థాల సేకరణ,

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న ఆధ్వర్యంలో పురపాలక సంఘం కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ శివాజీ చౌక్ వరకు కొనసాగింది. అక్కడ ఇ వ్యర్థాలు సేకరణ కేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక ప్రారంభించారు. ర్యాలీలో ముఖ్యఅతిథిగా సబ్ కలెక్టర్ సంజన సింహ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ పట్టణం పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉంటారని, తద్వారా ఆరోగ్యకరమైన సమాజం నిర్మితమవుతుందన్నారు. చైర్ పర్సన్, కమిషనర్ మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం.లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ కమిషనర్ వి లక్ష్మీపతి, ఎంహెచ్ఓ డాక్టర్ కె హెలెన్ నిర్మల, పలువురు వార్డు కౌన్సిలర్లు, పురపాలక సంఘం ఇండోర్, అవుట్ డోర్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక రవాణా శాఖ కార్యాలయంలో శనివారం స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్టీవో కె శ్రీహరి ఆధ్వర్యంలో కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. ప్రతిరోజు సిబ్బంది ఉపయోగించే కంప్యూటర్లు, ఫర్నిచర్ శుభ్రం చేసి, కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆర్టీవో సిబ్బందితో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ టి రాఘవరావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు జి.మధుసూదన్ రావు, జి.అమృతవాణి, సిబ్బంది రాదా బాయ్, రమాదేవి, హోంగార్డ్స్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండల కేంద్రం దుగ్గిరాలలో శనివారం స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్రపై ప్రజలకు అవగాహన ర్యాలీ కల్పించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్‌తో చేయబడిన పాత ఎలక్ట్రానిక్ పరికరాల సేకరణను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ షేక్ జబీన్ టిడిపి వాణిజ్య విభాగ రాష్ట్ర కార్యదర్శి గూడూరు వెంకటరావు సర్పంచ్ బాణావత్ ఖుషి భాయ్ వెంకటేశ్వర నాయక్ తహశీల్దార్ ఐ.సునీత ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు ఈ ఓ పి ఆర్ డి జవహర్లాల్ నెహ్రూ డాక్టర్ అబ్దుల్ రహమాన్ ఏపీఎం శ్రీనివాసరావు గ్రామ కార్యదర్శి వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు

ప్రజల ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణ కోసం ఈ వేస్ట్ ను శాస్త్రీయంగా పడవేయాలని ఎం పి డి ఓ ఏ ఉమాదేవి అన్నారు. శనివారం వడ్లమూడిలో స్వర్ణఆంధ్ర స్వచ్ఛఆంధ్ర ఈ వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అభివఅద్ధి అధికారి ఏ ఉమాదేవి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఈ - వ్యర్థాలను అశాస్త్రీయంగా పడవేయడం వలన వాంతులు, తల తిరగడం, ఊపిరి తిత్తుల క్యాన్సర్, ఆకలి మందగించడం, సరిగా నిద్ర రాకపోవడం, కండరాలు, కడుపునొప్పి, తలనొప్పి ,డయేరియా లాంటి వ్యాధులు ప్రభావం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఈవో పీఆర్ అండ్ ఆర్ డి టి ఉషారాణి , ఆర్ డబ్ల్యు ఎస్ పి శ్రీనివాసరావు, పి ఆర్ ఏ ఈ ఎస్.కె ఫిరోజ్ లాల్, ఎస్ బి ఎం మండల్ కోఆర్డినేటర్ ,పంచాయతీ కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, వెలుగు ఏపీఎం శ్రీలక్ష్మి , ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు , వెలుగు సిబ్బంది పంచాయతీ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు..

ప్రజాశక్తి - తుళ్లూరు

వెలగపూడి, తుళ్లూరు, వెంకటపాలెం, మందడం, రాయపూడి పెదపరిమి తదితర గ్రామాల్లో శనివారం 'స్వచ్ఛంద్ర - స్వచ్ఛ దివస్' ర్యాలీలు జరిగాయి. వెలగపూడిలో నిర్వహించిన ర్యాలీలో సిఆర్‌డిఎ కమీషనర్ కె కన్నబాబు పాల్గన్నారు. వెంకటపాలెం, మందడంలో టిడ్కో గృహసముదాయాలు, ఈ - హెల్త్ సెంటర్ లు,అంగన్వాడీ కేంద్రాలను కమీషనర్ పరిశీలించారు. వెంకటపాలెంలో పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. తడి, పొడిచెత్తే కాకుండా ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి రీ సైకిల్ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కమీషనర్ చెప్పారు. డిసిడివో బి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ రాజాక్ పాల్గొన్నారు. పెదపరిమిలో ఈ - వేస్ట్ సేకరణ కేంద్రాన్ని డిఎల్‌పివో కె.శ్రీనివాసరావు ప్రారంభించారు .గ్రామ సభ నిర్వహించి ఈ - వేస్ట్ కేంద్రాల గురించి అవగాహన కల్పించారు.ఎంపిడివో కానూరి శిల్పా డస్ట్ బిన్ లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి డేవిడ్ ప్రభాకర్,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు,డ్వాక్రా, సచివాలయ సిబ్బంది,అంగన్వాడీ లు పాల్గన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండలంలోని అన్ని గ్రామాల్లో మరియు స్థానిక ఎంపీడీవో ఫిరంగిపురం గ్రామపంచాయతీ నందు స్వచ్ఛభారత్ కార్యక్రమం జరిగింది. పరిసరాలు పరిశుభ్రత తోనే ఆరోగ్యం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటం వలన అందరూ ఆరోగ్యంగా ఉంటారని స్థానిక ఎంపీడీవో ఎన్ వెంకటేశ్వరరావు అన్నారు. స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఫిరంగిపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో కండ్రిక నుదురుపాడు మెదగపూడి తదితర 17 గ్రామ పంచాయతీల్లో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు అందరూ పాల్గొని ఆయా ప్రాంతాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ర్యాలీగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఓ రవికుమార్ ఏపీవో కిరణ్మయి ఫిరంగిపురం సర్పంచ్ మేడ బాబు ఈవో ఓకే బాబు కంటికి సర్పంచ్ నల్లజర్ల అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.





తుళ్లూరులో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సిఆర్‌డిఏ కమిషనర్ కన్నబాబు, ఫిరంగిపురంలో 'స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమం

రాష్ట్రంలో అరాచక పాలన

ప్రజాశక్తి - మంగళగిరి



రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం అరాచక పాలనను నడుపుతుందని దొంతి రెడ్డి వేమారెడ్డి అన్నారు. శనివారం మంగళగిరి నగర పరిధిలోనే వైసిపి నియోజకవర్గ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ వైసిపి సోషల్ మీడియా యాక్టివిస్ట్ పాలేటి కఅష్ణవేణిని అక్రమంగా అరెస్టు చేయటం ఎందుకు నిదర్శనమని ఆయన అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత కక్షపూరిత రాజకీయాలే నడుస్తున్నాయని వేమారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు జైల్లో మూలాకత్తులో కఅష్ణవేణి నేను కలవకన్నీటి పర్వం అయిందని ఆయన అన్నారు. ఆమెను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ మానసికంగా కూటమి ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దాచేపల్లి సిఐ భాస్కర్ దుర్భాషలాడుతూ ఇలా అని చూడకుండా మాట్లాడిన తీరు చూస్తుంటే అధికార పార్టీ నాయకులు మాట్లాడిస్తున్న విధంగా ఉందని ఆయన అన్నారు. కమ్యూనిస్టు భావజాలాలకు కేంద్రమైన మంగళగిరిలో ఇలాంటి కక్షపూరిత రాజకీయాలు చూడలేదని, ఇప్పుడు కక్షపూరిత రాజకీయాలుగా మారిపోయాయి అని వేమారెడ్డి కట్టిన వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు జంగా నాగిరెడ్డి, గౌస్, నందిగాం ఆకాష్, గోపిరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన వ్యవస్థల ఏర్పాటుపై కెఎల్‌యులో ఒక్కరోజు వర్క్‌షాప్

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్



కే ఎల్ డీమ్డ్ యూనివర్శిటీలోని బీసీఏ, యంసీఏ విభాగాలు సంయుక్తంగా కేఎల్‌ఏ సీ ఐ సి సహకారం తో, యూనివర్సిటీ విద్యార్థులకు నూతన ఆవిష్కరణలు, నూతన వ్యవస్థలను ఏర్పాటు చేయడంలో కావలసిన నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు శనివారం ఒక రోజు కార్యశాలను ఏర్పాటు చేశారు. కెఎల్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కే. సుబ్రహ్మణ్యం, బిసిఎ విభాగాధిపతి డాక్టర్ భగవాన్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచార్య కె.సుబ్రహ్మణ్యం మాట్లాడారు. కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి. పార్థసారథివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్ ఎస్.ప్రసాద్, ఎం సీ ఎ విభాగాధిపతి కిరణ్ , బీసీఏ విభాగాధిపతి డాక్టర్ భగవాన్ ,కే ఎల్ ఏ సీ ఐ సి ప్రతినిధులు నాగేశ్వర రావు , ప్రభుదేవ్, అధ్యాపకులు రామకఅష్ణ, కిరణ్ బాబు, సిద్ధార్థ రెడ్డి, నాగేంద్ర, ఫనికాంత్ తదితరులు పాల్గొన్నారు.

బడిబాట కార్యక్రమం ద్వారా 10 మంది విద్యార్థుల నమోదు

ప్రజాశక్తి - చేబ్రోలు



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించండని ఎంఇఓ ఆర్. సుబ్బారావు అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాకోడూరు విద్యార్థులు ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల పాఠశాలలో నమోదు కొరకు బడిబాట ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. సందర్భంగా ఎంఈఓ రాయల సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు మెరుగయ్యాయని తెలిపారు. శనివారం గొడవర్రు గ్రామంలో ఎనిమిదో తరగతి పూర్తి చేసిన పదిమంది విద్యార్థులను నారాకోడూరు పాఠశాలలో 9వ తరగతిలో చేర్పించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం ఏడుకొండలు తెలియజేశారు. పాఠశాల విద్యార్థుల నమోదు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారా కోడూరు పాఠశాల ఉపాధ్యాయ బఅందం సిహెచ్ నాగేశ్వరావు ఏ శ్రీనివాసరావు డివి శ్రీనివాస్ గౌరీ అరుణ జ్యోతి దుర్గాబాయి ఉమామహేశ్వరి అన్నామని విద్యార్థులు పాల్గన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు చేబ్రోలు కొత్త రెడ్డిపాలెం బుడంపాడు నారా కోడూరు గుండవరం గొడవర్రు గ్రామంలో రోజుకు ఒక గ్రామాన్ని పాఠశాల క్యాచ్ ఏరియాని సందర్శించి విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ చేస్తున్నామన్నారు.

బాలింతలకు అవగాహన

ప్రజాశక్తి - తెనాలిరూరల్



తెనాలి మండలం కఠెవరం-2 అంగన్వాడి సెంటరులో పౌష్టికాహార పక్షోత్సవాలు సందర్భంగా ఫుడ్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. గర్భిణి స్త్రీలు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారంపై ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.యామిని అవగాహన కల్పించారు. చిన్నారులకు బరువు తూచి, పౌష్టికార నియమాలను వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు కె జ్యోతి, లక్ష్మి నరసమ్మ, శ్రీవాణి, మణి, శిరోమణి, ప్రేమలత పాల్గొన్నారు.

యువతీ యువకులు సమాజ నిర్మాణంలో భాగస్వాములకండి

ప్రజాశక్తి - తాడేపల్లి



యువతీ యువకులు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తాడేపల్లి సిఐ బత్తుల కళ్యాణ్ రాజు కోరారు. శనివారం తాడేపల్లి పట్టణంలోని బ్రహ్మానందపురం యువకులతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. యువత సన్మార్గంలో పయనించాలని ఆకాంక్షించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడిన తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

సెయింట్ జేవియర్‌లో జాబ్‌మేళా

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఫిరంగిపురం మండల కేంద్రంగా దీనపూర్ ప్రాగణంలో గల సెయింట్ జేవియర్ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో (క్యాంపస్ ప్లేస్మెంట్స్) "జాబ్ మేళా " హైదరాబాద్ దివిస్ ల్యాబొరేటరీస్ వారు శనివారం నిర్వహించారు. సుమారు 100 మంది విద్యార్థినీ, విద్యార్థులు "క్యాంపస్ ఇంటర్వ్యూస్" కి హాజరు కాగా వారిలో 25 మంది విద్యార్థిని, విద్యార్థులు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ దాసి. జీవన్ మణి బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా.మెర్సీ రాణి తెలియ జేశారు. క్యాంపస్ ఇంటర్వ్యూలో (జాబ్ మేళా)లో ఎంపికైన 25 మంది విద్యార్థినీ, విద్యార్థులకు సెయింట్ జేవియర్స్ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాం డెంట్ డాక్టర్ కే.మేరీ అభినందనలు తెలియజేశారు.

ఎస్వీవి ఉన్నత పాఠశాల సందర్శన

ప్రజాశక్తి - తాడికొండ

సర్వ శిక్షా అభయాన్ జిల్లా అధికారులు తాడికొండ ఎస్వీవి ఉన్నత పాఠశాలను శనివారం సందర్శించారు. జిల్లా కోఆర్డోనేటరు బెల్లంకొండ చక్రవర్తి ఆధ్వర్యంలో శ్రీ సర్వేపల్లి రాధాకఅష్ణన్ విద్యామిత్ర కిట్ల నిల్వ కేంద్రం అయిన ఎస్వీవి పాఠశాలలో ఏర్పాట్లను పరిశీలించి సంతఅప్తి వ్యక్త పరిచారు.కిట్ల భద్రతకు తగు సూచనలు చేశారు.పాఠశాల పున్న ప్రారంభం నాటికి కిట్లు విద్యార్థులకు అందేలా చర్యలు తీసు కావాలని మండల విద్యాశాఖధికారులకు సూచించారు. ఎంఈఓ 1 తెనాలి ఇందిరా, ఎంఈఓ 2 దూపాటి ప్రభాకరరావు,మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది కోఆర్డినేటర్ వెంట ఉన్నారు.

గుండిమెడలో 1000 రోజుల కేర్ కార్యక్రమం

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఎం టి ఎం సి పరిధిలోని గుండి మెడ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో శనివారం మంగళగిరి ప్రాజెక్టు, పెనమాక సెక్టార్ సూపర్వైజర్ పి శిరోమణి 1000 రోజుల కేర్ కార్యక్రమాన్ని అంగన్వాడి సెంటర్లో బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు వివరించారు. ఈ సందర్భంగా శిరోమణి మాట్లాడుతూ స్త్రీ గర్భం దాల్చిన దగ్గర నుండి శిశువు పుట్టిన రెండు సంవత్సరాల వరకు తీసుకునే కేర్ ను 1000 రోజులకేర్ అని అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని, సకాలంలో టీకాలు వేయించుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఇస్తున్న బాలామఅతం, పాలు, గుడ్లు, పప్పు, ఆయిల్ అందరూ వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి వర్కర్స్ కోటేశ్వరి, రాజ్యలక్ష్మి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



జేఈఈ మెయిన్స్‌లో విజ్ఞాన్ విజయపరంపర

ప్రజాశక్తి - గుంటూరు

ఐఐటీజేఈఈ మెయిన్ పరీక్షా ఫలితాల్లో అఖిల భారతస్థాయిలో విజ్ఞాన్ విద్యార్థులు విజయదుందుభి మోగించారని విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్ తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు 50 శాతం మంది 90 శాతం పర్సంటైల్ సాధించారన్నారు. ఇందులో వై.విష్ణుకార్తీక్ 99.45, ఆర్.శ్రీకాంత్ 98.38, కే.విష్ణు వర్ధన్ 98.05, ఎం.ఉమేష్ ఎన్ఎస్ఎల్ నారాయణ్ 97.01, ఎస్.ప్రేమ్‌సాగర్ 96.33, ఏ.రిక్యిత్ 96.30, ఎస్‌డీ.అర్షద్ 96.29, ఎస్‌కే ఎంరోజ్‌బాష 96.13, ఆర్.నాగజశ్వంత్ 94.11, ఎంవీ. గౌతమ్‌రెడ్డి 93.74, కే.చరణ్‌రాజ్ 93.73, వీ.కౌశిక్ 93.47, వీ.యశ్వంత్ మణికంఠ 93.11, ఎస్.అవినాష్ 91.08, 93.55, సీ.రేవంత్ 93.45, పీ.అమర్ లోకేష్ 93.48, ఎల్‌పీజీ సాయి 92.24, బీ.సాయి రామ్‌రెడ్డి 92.16, వై.నాగ వీరకార్తికేయ 90.96, కే.తరుణ్‌గుప్త 90.49, బి.హేమంత్ 90.21 వంటి ఉత్తమ పర్సంటైల్ సాధించారన్నారు. ఈ సందర్భంగా ర్యాంకర్లను వడ్లమూడిలోని కళాశాలలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర లావు రత్తయ్య, వడ్లమూడి, గుంటూరు మహిళల జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ జే.మోహన్‌రావు, వై. వెంకటేశ్వరరావు, అధ్యాపకులు అభినందించారు.



జేఈఈ మెయిన్స్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- గుంటూరు

జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు గుంటూరు జోన్ నుండి అత్యుత్తమ ఫలితాలు సాధించారని శ్రీచైతన్య ఎగ్జిక్యూటివ్ ఎజిఎం దుర్గాప్రసాద్ తెలిపారు.వివిధ కేటగిరీలలో ఎన్.హేమంత్ అభిరామ్ 18వ ర్యాంకు, ఎన్.పవన్ సాయితేజ 102వ ర్యాంకు, ఎస్.హర్షవర్ధన్ రెడ్డి 104, వి.సాయిశ్రీరామ్ సాత్విక్ 130, ఎల్.కార్తికేయ 149, కె.అనిల్‌కుమార్ నాయక్ 184, ఎండి.తబిష అయాన్ 241, కె.హర్షవర్ధన్ 251, బి.రుద్రతేజ 278, వి.హర్ష వర్ధన్‌రెడ్డి 282, జి.సాయి మనోజ్ 377, డి.చరణ్‌సాయిరెడ్డి 402, జి.వైష్ణవి 439, కె.జ్యోతి స్వరూప్ 470, టి.మణికంఠ 638, ఆర్.సాయిపవన్ రోహిత్ 828, ఆర్.సాయిగోపాల్ నాయక్ 892, డి.రోహిత్ 915, డి.ఎలియాజర్ 916 ర్యాంకు సాధించారన్నారు. ఈ సందర్భంగా ర్యాంకర్లను అకడమిక్ డైరెక్టర్ బప్పన సుష్మ అభినందించారు. కార్యక్రమంలో డీన్‌లు సురేష్, చంద్రశేఖర్, కృష్ణ, అసోసియేట్ డీన్ హరిబాబు, ఎజిఎం ఎల్‌టిసి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు ఉపాధ్యాయుల సస్పెన్షన్

ప్రజాశక్తి - గుంటూరు

విధులలో తీవ్ర నిర్లక్ష్యం, విద్యార్థుల తప్పుడు హాజరు, నమోదు చేయటం, పాఠశాల అపరిశుభ్రత, కనీస సౌకర్యాల లేమి వంటి కారణాలతో ఇద్దరు ఎస్‌జిటి ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక శనివారం సస్పెండ్ చేశారు. నల్లచెరువులోని అంబేద్కర్ ఎయిడెడ్ పాఠశాలను డిఇఒ, డిప్యూటీ డిఇఒలు సందర్శించినప్పుడు పలు అవకతవకలు గుర్తించారు. ఫిబ్రవరి 18న డిఇఒ పాఠశాలను సందర్శించారు. ఆ సమయంలో 46 మంది విద్యార్థులకు ఆన్‌లైన్ హాజరు ఉండగా, కేవలం 8 మంది మాత్రమే హాజరయ్యారు. పాఠశాల ఆవరణలో మధ్యాహ్న భోజనం వండకపోవటం గమనించారు. దీంతో డిఇఒ ఆదేశాలతో ఏప్రిల్ 17న గుంటూరు ఉప విద్యాశాఖ అధికారి పాఠశాలను సందర్శించారు. 46 మంది ఆన్‌లైన్ హాజరు నమోదు చేయగా ఒక్క విద్యార్థి కూడా లేకపోవటం, ఒక ఉపాధ్యాయుడు హాజరు పట్టీలో సంతకం చేసి పాఠశాలలో లేకపోవటం, 46 మంది విద్యార్థులకు సంబంధించి అడ్మిషన్ ఫారాలు లేకపోవటం వంటి అవకతవకలు గుర్తించారు. దీంతో మూతపడిన ఎయిడెడ్ పాఠశాలల నుండి వచ్చి పనిసర్దుబాటుపై అంబేద్కర్ ఎయిడెడ్ స్కూల్లో పనిచేస్తున్న ఎస్‌జిటి ఉపాధ్యాయులు జాకీర్ హుస్సేన్, డి.రవిని సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

మిర్చి రైతులకు సాయం లేనట్టేనా?

వీక్షణం

మిర్చి రైతులకు ఈ ఏడాది నష్టాలే మిగిలాయి. గత ఐదేళ్లుగా ఉన్న ఆశాజనకమైన ధరలు రాగా ఈ ఏడాది ధరలు గణనీయంగా తగ్గాయి. ధరలు 50 శాతానికి పడిపోయిన నేపథ్యంలో మార్కెట్ ఇంటర్‌వెన్షన్ పథకం ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన ప్యాకేజి ఊసులేకుండానే సీజన్ ముగిసిపోతోంది. క్వింటాలు మిర్చి ధర రూ.11,781 కన్నా తగ్గితే కేంద్రం సాయం చేస్తుందని ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాయి. గత నాలుగు నెలల కాలంలో మిర్చి రైతులకు క్వింటాలుకు కనిష్టంగా రూ.9 వేలు, గరిష్టంగా రూ.13,500 లభిస్తోంది. ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ.11,781 కన్నా ధర తగ్గితే సంబంధిత తేడా సొమ్ము ఇస్తామని ప్రకటించడం వల్ల తమకు పెద్దగా ప్రయోజనం ఉండబోదని రైతులు వాపోయారు. మార్కెట్ ఇంటర్ వెన్షన్ పథకంపై ఫిబ్రవరి మొదటి వారంలోనే నిర్ణయం తీసుకున్నా ఏప్రిల్ మూడో వరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలలో ఎటువంటి చలనం లేదు. కాలయాపన చేయడం ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా ఎంతో కొంత అదనపు ధర వస్తుందని అప్పటి వరకు వేచిచూసే ధోరణి అవలంభించాలని మార్కెటింగ్‌శాఖకు మౌఖిక ఆదేశాలు ఇచ్చినట్టు తెలిసింది. ఈనేపథ్యంలోనే మార్కెట్ ఇంటర్ వెన్షన్ ద్వారా రైతులకు సాయంపై ఇంత వరకు ఎటువంటి ఉత్తర్వులు రాలేదు. ధరలూ పెరగలేదు. ప్రభుత్వం సాయం అందలేదు. ఫలితంగా రైతులు నష్టాలు మూటగట్టుకున్నారు. రాష్ట్రంలో 2024-25 వ్యవసాయ సీజన్‌లో 4,18,665 ఎకరాల్లో మిర్చి సాగు చేశారు. ఇందుకు సంబంధించి 2,17,490 మంది రైతులు , కౌలు రైతులు ఈక్రాప్‌లో తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఎకరాకు సగటు దిగుబడి 20 వేల వరకు వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎకరాకు పెట్టుబడి రూ.2.60 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ఖర్చు అయింది. ధర రూ.14 వేలు దాటలేదు. 20 క్వింటాళ్లకు వచ్చిన సొమ్ము గరిష్టంగా రూ.2లక్షలు మాత్రమే. కనిష్ట ధర రూ.9 వేలు అని చెప్పినా అంతకు తక్కువ వచ్చిన పరిస్థితులు ఉన్నాయి. అలాగే గరిష్టంగా రూ.13,500 అందరికి, రైతు తీసుకువచ్చిన సరుకు మొత్తానికి రాలేదు. ఇందులో చాలా వ్యత్యాసాలు వచ్చాయి. సగటున రూ.10 వేలు వచ్చింది. దీంతో రైతులకు ఎకరాకు కనీసం రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు నష్టం వచ్చింది. 2017లో ఎకరాకు రూ.1500 మార్కెట్ ఇంటర్ వెన్షన్ పథకం ద్వారా సాయం అందించారని పెరిగినపెట్టుబడి వ్యయంను పరిగణలోకి తీసుకుని ప్రస్తుతం ధరలు తగ్గినందున క్వింటాలుకు రూ.3000 ఇస్తే కొంత వరకు రైతులు కోలుకునే అవకాశం ఉందని తొలుత అంచనా వేశారు. కానీ ఎటువంటి సాయం అందలేదు. ఈ లెక్కన మొత్తం దిగుబడి ఎకరాకు 20 క్వింటాలు చొప్పున ఒక్కో రైతుకు రూ.60 వేలు సాయం అందిస్తే రైతులకు ఎక్కువగా మేలు జరిగే అవకాశం ఉంది. అయినా ప్రభుత్వం నుంచి సహాయంపై ఇంత వరకు ఎటువంటి కదలిక లేదు. క్వింటాలు 20 క్వింటాళ్ల దిగుబడిలో క్వింటాకు రూ.10 వేలు వస్తే మిగతారూ.1,781 చొప్పున 25 శాతం దిగుబడికి అంటే ఐదు క్వింటాళ్లకు రైతులకు దక్కేది కేవలం రూ.8905 మాత్రమేనని రైతులు అంచనా వేస్తున్నారు. కానీ ఇంత వరకు ప్రభుత్వం అందించే సాయంపై తగిన మార్గదర్శకాలు రాకపోవడంతో రైతులు నిరాశతో ఉన్నారు. ఈ అంశంపై మిర్చి పండించే జిల్లాలకు చెందిన ప్రజా ప్రతినిధులు కూడా ఇంతవరకు ప్రభుత్వంపై ఎటువంటి వత్తిడి తేలేదు. నాలుగునెలల క్రితం కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై సమస్య విన్నవించి మార్కెట్ ఇంటర్ వెన్షన్ ద్వారా సాయం అందించేందుకు హామీ పొందినా ఆచరణకు నోచుకోలేదు.

- (ఎ.వి.డి.శర్మ)

నూతన డీటీఓకు యుటిఎఫ్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి - గుంటూరు

నూతన జిల్లా ట్రెజరీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎం.చంద్రశేఖర్‌రెడ్డికి యుటిఎఫ్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం డిటిఒను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను డిటిఒ దృష్టికి తీసుకెళ్లారు. బిల్లులు మంజూరులో జాప్యం లేకుండా చూడాలని కోరారు. ఉపాధ్యాయులు అరియర్ బిల్లులు, పెన్షన్ మంజూరు ఉత్తర్వులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ జాప్యం లేకుండా చూడాలన్నారు. మంగళగిరి కార్పొరేషన్ పరిధిలోని గ్రామాల హెచ్‌ఆర్‌ఎ మార్పు విషయంలో ఎస్‌టిఒలు కొర్రీలు వేసి ఇబ్బంది పెడుతున్నారని, సదరు సమస్యను పరిష్కరించాలన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల తప్పక పరిష్కారం చేస్తానని డిటిఒ అన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు, జిల్లా కార్యదర్శులు సిహెచ్. ఆదినారాయణ, ఎం.గోవిందు, కె.రంగారావు, ప్రసాద్, ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.కోటిరెడ్డి, కె.ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.



డీటీఓ చంద్రశేఖర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఎంవిఎస్ స్కూల్లో డిజిటల్ లైబ్రరీ ప్రారంభం

ప్రజాశక్తి - గుంటూరు

అడవి తక్కెళ్లపాడు, పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లోని ప్రొఫెసర్ ఎంవిఎస్ కోటేశ్వరరావు మెమోరియల్ స్కూల్ 9వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో 'స్వేచ్ఛ' స్వచ్ఛందసంస్థ సహకారంతో కమ్యూనిటీ డిజిటల్ లైబ్రరీ ప్రారంభించారు. మలినేని విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్లు ముఖ్య అతిథిగా హాజరై డిజిటల్ హాజరై లైబ్రరీని ప్రారంభించారు. అనంతరం వార్షికోత్సవ సభలో పెరుమాళ్లు మాట్లాడుతూ దాతల సహకారంతో నిర్వహిస్తున్న ఈ పాఠశాలను ఎంతో ఆదర్శంగా తీర్చిదిద్దారన్నారు. రానున్న రోజుల్లో స్కూల్ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. డిజిటల్ కమ్యూనిటీ లైబ్రరీ అనేది చాలా వినూత్నమైన ప్రయోగమని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని ప్రయోజకులుగా మారాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, శేషగిరిరావు, ఆలోకం పెద్దబ్బాయి, అన్నమయ్య లైబ్రరీ సుభాషిణి, కొమ్మాలపాటి శ్రీధర్, పెద్ది సాంబశివరావు, గాంధీ, స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.తాండవకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ కె.దివ్య, స్వేచ్ఛ సంస్థ నిర్వాహకులు శ్రీపతిరాయ్ పాల్గొన్నారు.



లైబ్రరీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న పెరుమాళ్లు, కెఎస్ లక్ష్మణరావు

జెఈఈ మెయిన్స్‌లో భాష్యం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గుంటూరు

జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో భాష్యం ఐఐటీ జెఈఈ అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించారని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ తెలిపారు. శనివారం గుంటూరులోని భాష్యం మెయిన్ క్యాంపస్‌లో ర్యాంకర్లను అభినందించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ జి.సాయిమనోజ్ఞ ఆంధ్రప్రదేశ్ నుండి వంద పర్సంటైల్‌తోపాటు, మహిళా కేటగిరీలో ఆలిండియా టాపర్‌గా, ఓపెన్ కేటగిరీలో 18వ ర్యాంకు సాధించిందని తెలిపారు. కె.సాయి షణ్ముఖరెడ్డి ఓపెన్ కేటగిరీలో 52వ ర్యాంకు, ఈడబ్ల్యూఎస్ విభాగంలో 2వ ర్యాంకు సాధించాడన్నారు. వివిధ కేటగిరీలలో డి.సుభాష్ 8వ ర్యాంకు, పి.లక్ష్మీనారాయణ 11వ ర్యాంకు, కె.యశ్వంత్ 13వ ర్యాంకు, కె.పార్థసారథి 20వ ర్యాంకు, డి.జశ్వంత్ బాలాజీ 22వ ర్యాంకు, సిహెచ్.దివ్యశ్రీ 31వ ర్యాంకు, ఎన్.ఆకాష్ 32వ ర్యాంకు, షేక్.అబ్దుల్ రహీమ్ 40వ ర్యాంకు, ఎస్.వెంకటసాయిచక్రి 48వ ర్యాంకు, జి.రాధాశ్యామ్ 52వ ర్యాంకు, టి.విక్రమ్ లెవి 57వ ర్యాంకు, సిహెచ్.మణికంఠ 64వ ర్యాంకు, కె.సాహిత్ 71వ ర్యాంకు, వందలోపు 16 అత్యుత్తమ ర్యాంకులతోపాటు ఆలిండియా 200లోపు 28 ర్యాంకులు, 500లోపు 60 ర్యాంకులు, వెయ్యిలోపు 82 ర్యాంకులు కైవసం చేసుకొని 73.24 సక్సెస్ రేటుతో సత్తా చాటారన్నారు. ర్యాంకర్లను చైర్మన్ రామకృష్ణ, వైస్ ఛైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్‌రామ్ అభినందించారు.



ర్యాంకర్లను అభినందిస్తున్న భాష్యం రామకృష్ణ

కాల్వల మరమ్మతులకు రూ.20 కోట్ల ప్రతిపాదనలు

ప్రజాశక్తి - దుగ్గిరాల



కృష్ణా పశ్చిమ డెల్టా తెనాలి డివిజన్ పరిధిలోని దుగ్గిరాల సెంట్రల్ సబ్ డివిజన్ పరిధిలో 20 కోట్ల రూపాయలతో కాలువల మరమ్మత్తులకు ప్రతిపాదనలు పంపించినట్టు డిఈ ఆర్. శ్రీనివాసరావు తెలిపారు. గుంటూరు బాపట్ల జిల్లాలోని తాడేపల్లి నుండి నిజాంపట్నం వరకు సబ్ డివిజన్ పరిధిలోని డెల్టా ప్రధాన కాలువ బకింగ్ హామ్ కెనాల్‌తో పాటు రేపల్లె కాలువ నిజాంపట్నం తూర్పు పడమర పడవల కాలువ కొమ్మమూర కాలువ గట్లు మర మతులు లాకుల షట్టర్ల తోపాటు పంట కాలువలలో తూటి కాడ కంప గుర్రపు డెక్క తొలగించి పూడికలు కల్వర్టుల నిర్మాణం బ్రిడ్జిల మరమ్మత్తు తదితర అంశాలు చేర్చినట్లు తెలిపారు. రాబోయే ఖరిఫ్ సీజన్ నాటికి రైతులకు ఎటువంటి ఆటంకం లేకుండా సాగునీటిని అందిస్తామన్న ధీమాను వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిధులు కేటాయిస్తే డెల్టా ప్రాంతంలో సాగునీరు సకాలంలో సక్రమగా రైతులకు అందించే అవకాశాలు ఉన్నాయి.

జెఈఈ మెయిన్స్‌లో మ్యాట్రిక్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గుంటూరు



జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో మ్యాట్రిక్స్ విద్యార్థులు వివిధ కేటగిరీలలో అత్యుత్తమ ఫలితాలు సాధించారని కళాశాల డైరెక్టర్లు బి.రామిరెడ్డి, పి.ఏడుకొండలు తెలియజేశారు. ఎం.వైష్ణవి 566, డి.శివతేజ 2519, కె.పరిమల్ సౌమ్య 5472, కె.చరణ్‌తేజ 5620, డి.నారాయణరెడ్డి 6587, జె.హర్షనారాయణ 11464 ర్యాంకులు సాధించారని తెలిపారు.